www.vaarthavedhikasurya.com

RNI NO :TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

విలేకరులు కావలెను:

వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

సొల్లేటి గోవర్ధనాచారి 9848246781

పోలోజు శ్రీనివాసాచారి 9985389183

| తెలంగాణ TELANGANA | సంపుటి : 1 VOLUME : 1 | సంచిక : 250 ISSUE : 250 | బుధవారం, ఫిబ్రవరి 4, 2026 WEDNESDAY, FEBRUARY 04, 2026 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాస చారి EDITOR : POLOJU SRINIVASA CHARY | పేజీలు : 8 PAGES : 8 | వెల : 5-00 RS : 5-00 |
|---|---|---|---|---|---|---|

# వినకపోతే దేశం విడిచి వెళ్లండి

**డేటా షేరింగ్ పేరిట దేశ గోప్యత హక్కుతో ఆడుకోవడాన్ని సహించం : సిసిఐ విధించిన రూ. 213.14 కోట్ల జరిమానాను ఉపసంహరించాలని మెసెజింగ్ యాప్ వాట్సాప్, మెటాలు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు హెచ్చరిక**

7 లో..



# యాదాద్రికి ఎంఎంటీఎస్ రైలు



**హైదరాబాద్, ఫిబ్రవరి 3 (వార్త వేదిక సూర్య) :** త్వరలోనే హైదరాబాద్-యాదగిరిగుట్ట ఎంఎంటీఎస్ మూడో ఫేజ్ పనులకు ప్రధాని మోదీ భూమి పూజ చేయనున్నట్లు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. అలాగే కొమురవెల్లి, జోగులాంబ రైల్వే స్టేషన్లు కూడా ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. తెలంగాణలో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట లక్ష్మీనర్సింహ్మా స్వామి ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. ఆలయం పునర్నిర్మాణం తర్వాత ప్రతి నిత్యం వేల సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటున్నారు. రాజధాని హైదరాబాద్ నుంచి కూడా భక్తులు భారీగానే వెళ్తుంటారు.

అయితే ప్రస్తుతం బస్సులు, ప్రైవేటు వాహనాల్లో యాదగిరిగుట్టకు వెళ్తుండటంతో డబ్బు తో పాటు, ప్రయాణ సమయం కూడా వృథా అవుతోంది. ఈనేపథ్యంలో నగ రం నుంచి యాదగిరిగుట్టకు ఎంఎంటీఎస్ ట్రైన్ నడపాలని ఎప్పట్నుంచో భక్తులు డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్-యాదగిరి గుట్ట ఎంఎంటీఎస్ ట్రైన్ ప్రాజెక్ట్‌పై తాజాగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక ప్రకటన చేశారు.హైదరాబాద్ నుంచి యాదగిరి గుట్ట మధ్య నిర్మిస్తున్న ఎంఎంటీఎస్ మూడో దశ పనులకు త్వరలోనే ప్రధాని నరేంద్ర మోదీ భూమి పూజ చేస్తారని వెల్లడించారు.

# 8 మంది ప్రతిపక్ష సభ్యుల సస్పెన్షన్

**చించిన కాగితాలు లోక్ సభ స్పీకర్‌పై విసిరారని ప్రస్తుత సమావేశాలు ముగిసే వరకు ఏడుగురు కాంగ్రెస్, ఒక సిపిఎం సభ్యులపై చర్య**



## రాహుల్ గాంధీతో కలిసి సభ పార్లమెంట్ బయట నిరసన

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3 (వార్త వేదిక సూర్య) : :** సభలో అనుచితంగా ప్రవర్తించారనే ఆరోపణలపై ఎనిమిది మంది ప్రతిపక్ష ఎంపీలు సస్పెండ్ అయ్యారు. లోక్‌సభ స్పీక ర్‌పై కాగితాలను చించి విసిరి సభా మర్యాదను ఉల్లం ఘించడంతో మంగళవారం నాడు వారిని సస్పెండ్ చేశారు. ఈ సమావేశాలు ముగిసే వరకు సస్పెండ్ అయిన వారిలో కాంగ్రెస్ ఎంపీలు అమరీందర్ సింగ్ రాజా వారింగ్, గుర్జీత్ ఔజ్లా, హిబి ఈడెన్, ప్రశాంత్ యాదవ్ రావు పాడోలే, కిరణ్ కుమార్ రెడ్డి, డీన్ కురియాకోస్, మాణికం ఠాగూర్, అలాగే సీపీఐ(ఎం)కు చెందిన ఎస్. వెంకటేశన్ ఉన్నారు. ఇదిలా ఉండగా, ఈ ఘటనలో ప్రమేయం ఉన్న ఎంపీలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ స్పీకర్‌కు అధికారికంగా ఫిర్యాదు చేస్తామని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తెలిపింది. దిగువ సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ మాట్లాడటాన్ని బీజేపీ ఎంపీలు అడ్డుకున్నారనే ఆరోపణలతో మంగళవారం లోక్‌సభలో తీవ్ర గందరగోళం నెల కొంది.

# కడియంకు స్పీకర్ పిలుపు

**ఫిరాయింపుపై విచారణకు నేడు హాజరు కావాలని ఆదేశాలు**

**హైదరాబాద్, ఫిబ్రవరి 3 (వార్త వేదిక సూర్య) :** స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి మంగళవారం స్పీకర్ కార్యాలయం నుండి అధికారికంగా నోటీసులు జారీ అయ్యాయి. ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై దాఖలైన అనర్హత పిటిషన్‌పై విచారణ చేపట్టేందుకు స్పీకర్ గడ్డం ప్రసాద్ నిర్ణయించారు. ఇందులో భాగంగా నేడు ఉదయం 11 గంటలకు అసెంబ్లీ లోని స్పీకర్ చాంబర్‌లో విచారణకు హాజరు కావాలని కడియం శ్రీహరికి నోటీసులు పంపారు. బీఆర్ఎస్ పార్టీ తరపున ఎమ్మెల్యేగా గెలిచిన కడియం శ్రీహరి, ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరడం ఫిరాయింపుల నిరోధక చట్టం కిందకు వస్తుందని, కావున ఆయనపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద స్పీకర్‌కు పిటిషన్ సమర్పించారు. ఈ విచారణకు పిటిషన్ దారుడైన కేపీ వివేకానందకు కూడా నోటీసులు జారీ అయ్యాయి. దీంతో నేడు జరగబోయే ఈ విచారణ అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ విచారణకు ఇరు పక్షాలకు సంబంధించిన న్యాయవాదులు హాజరు కావాలని స్పీకర్ నోటీసులో స్పష్టంగా పేర్కొన్నారు.



# ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ

**నేడు ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థుల జాబితా ప్రకటన**

**స్వతంత్ర అభ్యర్థులకు గుర్తులు కేటాయించనున్న ఎస్ఈసీ**

**హైదరాబాద్, ఫిబ్రవరి 3 (వార్త వేదిక సూర్య) :** మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో కీలక ఘట్టం ముగిసింది. అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకునేందుకు నిర్దేశించిన గడువు మంగళవారం ముగిసింది. ఈ నేపథ్యంలో, రాష్ట్ర ఎన్నికల సంఘం అభ్యర్థుల తుది జాబితాను రూపొందించే పనిలో నిమగ్నమైంది. మంగళవారం అర్ధ రాత్రి లేదా బుధవారం ఉదయానికి అధికారికంగా పోటీలో ఉన్న అభ్యర్థుల పూర్తి వివరాలను ఎస్ఈసీ ప్రకటించనుంది. దీంతో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్ , బీజేపీ అభ్యర్థులతో పాటు, స్వతంత్ర అభ్యర్థులు ఎంతమంది బరిలో ఉన్నారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. పార్టీల తరపున పోటీ చేసే వారికి ఆయా పార్టీ గుర్తులు ఉండగా, భారీ సంఖ్యలో బరిలో ఉన్న స్వతంత్ర అభ్యర్థులకు గుర్తులను కేటాయించే ప్రక్రియను ఎన్నికల అధికారులు ప్రారంభించారు. మంగళవారం రాత్రి వరకు స్వతంత్ర అభ్యర్థులందరికీ ఎన్నికల చిహ్నాలను కేటాయించి, వారికి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.




# ఐటీ కారిడార్‌లో పై నడకలు

**నగరంలో ట్రాఫిక్ కష్టాలు తగ్గించేందుకు నిర్ణయం**



**హైదరాబాద్, ఫిబ్రవరి 3 (వార్త వేదిక సూర్య) :** హైదరాబాద్ లో రద్దీగా ఉండే కీలక ప్రాంతాల్లో మరిన్ని స్కైవాక్‌లు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. విశాలమైన రోడ్లు దాటలేక ఇబ్బంది పడేవారికి.. ట్రాఫిక్ ఉన్న సమయంలో.. పాదచారులు ఈ స్కైవాక్‌లను ఉపయోగించి.. సులువుగా గమ్యాన్ని చేరుకునేలా మార్గం సుగమం చేస్తున్నది. ఇప్పటికే నగరంలోని ప్రధాన కూడళ్లు, కీలక ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన స్కైవాక్‌లపై నగరవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే సీఎం రేవంత్ రెడ్డి ఆధీనంలో ఉన్న మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ సైతం కీలక నిర్ణయం తీసుకుంది. సైబరాబాద్‌లోని రాయదుర్గ్-టీ హబ్ వద్ద కొత్త స్కైవాక్ నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసింది.

## తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి వ్యవహారం..

# సిట్ నివేదికలో షాకింగ్ విషయాలు



*తిరుమల లడ్డూ నెయ్యి కల్తీ అంశంలో సుప్రీంకోర్టు నియమించిన సిట్ నివేదిక ఇచ్చింది. 11 పేజీలతో కూడిన ఈ నివేదికను ఏపీ ప్రభుత్వానికి అందజేసింది. దర్యాప్తులో తేలిన అంశాలను వివరిస్తూ బాధ్యులపై చర్యలకు సిఫార్సు చేస్తూ లేఖ రాసింది.*

**అమరావతి:**

తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వాడకం వ్యవహారంపై సుప్రీంకోర్టు నియమించిన స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ ఏపీ ప్రభుత్వానికి వివరణాత్మక నివేదిక సమర్పించింది. 2019-2024 మధ్య కాలంలో జరిగిన ఘోర తప్పిదాలు, నిబంధనల ఉల్లంఘనలు, ఉద్దేశ్యపూర్వక మోసాలను వివరిస్తూ 11 పేజీల లేఖలో సిట్ తన దర్యాప్తు అంశాలను పేర్కొంది. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేసింది.

**సిట్ నివేదిక.. కీలక అంశాలు..**

టెండర్ని బంధనల మార్పు: 2020లో ఎటువంటి అధ్యయనం, శాస్త్రీయత లేకుండా మిగతా 2 లో

# ఉత్తమ ఒప్పందం

**అమెరికాతో కూడిన కుదిరిన వాణిజ్య ఒప్పందంపై కేంద్రమంత్రి పీయూష్ గోయల్**

**ట్రంప్‌తో మోడీకి గల వ్యక్తిగత సంబంధాల వల్లనే ఈ ఒప్పందం సాధ్యమైంది**

**రాహుల్ గాంధీ వైఖరి వల్లనే ఈ ఒప్పందం గురించి పార్లమెంట్‌లో ప్రకటించలేకపోయాం**



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3 (వార్త వేదిక సూర్య) :** భారత్-అమెరికాల మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందం మార్కెట్ అందుబాటును విస్తృతం చేయడం, సాంకేతికత వ్యాప్తి ద్వారా రైతులకు, ఎంఎస్ఎంఇలకు, పారిశ్రామికవేత్తలకు, నైపుణ్యం కలవారికీ అవకాశాలను పెంచుతుందని కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు. మన పొరుగువారు, పోటీపడుతున్న ఇతర దేశాలతో పోలిస్తే మనం చాలా ఉత్తమమైన ఒప్పందం చేసుకున్నామని మంగళవారం నాడు ఆయన పేర్కొన్నారు. భారత్-యునైటెడ్ స్టేట్స్ మధ్య కుదిరిన 500 బిలియన్ డాలర్ల విలువైన వాణిజ్య ఒప్పందం కింద వాషింగ్టన్‌ను భారత్‌పై విధించిన సుంకాలను ప్రస్తుతమున్న 25శాతం నుంచి 18శాతానికి తగ్గిస్తుందన్నారు. ప్రధాని మోడీని కొనియాడుతూ, వాణిజ్య ఒప్పందంలో సున్నితమైన వ్యవసాయ, పాడిరంగాల ప్రయోజనాలను భారత్ కాపాడిందని తెలిపారు. ప్రధాని మోడీకి, యుఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు మధ్య ఉన్న వ్యక్తిగత సంబంధాల కారణంగా మనకు మంచి ఒప్పందం కుదిరిందన్నారు. వాణిజ్య ఒప్పందం గురించి పార్లమెంటలో మాట్లాడాలనుకున్నానని, కానీ రాహుల్ గాంధీ సృష్టించిన పరిస్థితి కారణంగా మాట్లాడలేకపో యానని కేంద్రమంత్రి చెప్పారు. రాహుల్‌పై మరిన్ని విమర్శలు గుప్పిస్తూ, ఆ కాంగ్రెస్ నాయకుడికి భారతదేశ ప్రగతితో ఎలాంటి సంబంధం లేదని, అందుకే ఆయన దేశాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేయడానికి ప్రధాని మోడీ అమెరికా ఒత్తిడికి లొంగిపోయారని, ఈ ఒప్పందం ద్వారా భారత రైతుల కష్టాన్ని తాకట్టు పెట్టారని, రాహుల్ ఆరోపించిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

# సీఎం చంద్రబాబుపై దుర్భాషలు..

## మాజీ మంత్రి కాకాణికి నోటీసులు..



**నెల్లూరు:** మాజీ మంత్రి, వైసీపీ నేత కాకాణి గోవర్ధన్ రెడ్డి నివాసానికి పోలీసులు వెళ్లారు. ఆయనకు అధికారులు నోటీసులు అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో పరుష పదజాలంతో దుర్భాషలాడిన ఆరోపణలపై టీడీపీ నేతలు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుల మిగతా 2 లో

# కళ్లు పోతున్నాయి....

**నరకంగా మారిన రాత్రి ప్రయాణం**

**ప్రమాదాలకు ప్రధాన కారణం ఎల్ఈడీ లైట్లు**

**సగం లైట్ స్టిక్కర్ నిబంధన జాడలేదు**

**హైదరాబాద్, ఫిబ్రవరి 3 (వార్త వేదిక సూర్య) :** రాత్రి 7గంటల తరువాత వాహనాలు నడపాలంటే భయమేస్తోంది. ఎదురొచ్చే వాహనాల లెడ్ లైట్స్ వల్ల కళ్లు కనిపించకుండపోతున్నాయికొత్తగా వచ్చే వాహనాలు కొత్తగా ఎల్ఈడి లైట్స్ తో వస్తున్నాయి.ఆర్టీవో అధికారుల పర్యవేక్షణ కరువు. నియంత్రణ జాడ ఎక్కడ లేదు. గతం లో వాహనాల హెడ్ లైట్ కు సగం వరకు బ్లాక్ స్టిక్కర్ ఉండాలి అన్న నిబంధన ఉండేది.. ఆ రూల్ తీసేసారో ఉందో తెలీదు. ఎల్ఇడి లైట్ ల వలన ఎదురుగా వచ్చే వాహనాలు కనబడక....కళ్ళు మసకబారి ఏమీ కనపడకుండా పోయి. ప్రమాదాలు జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి, కనుక సంబంధిత అధికారులు వాహనాల హెడ్ లైట్స్ ల కు వస్తున్న లెడ్ లైట్స్ గురించి చర్య తీసుకొని కనీసం హెడ్ లైట్ల కు సగం వరకు బ్లాక్ స్టిక్కర్ కానీ, బ్లాక్ పెయింట్ కానీ వేయాలనే రూల్ ను పునరుద్ధరించాలి అని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



# సీఎం చంద్రబాబుపై దుర్భాషలు..

**మొదటి పేజీ తరువాయి**

నేపథ్యంలో నెల్లూరు రూరల్, పొదలకూరు, మనుబోలు పోలీస్ స్టేషన్లలో కాకాణిపై కేసులు నమోదయ్యాయి. సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే సోమిరెడ్డి తల్లిదండ్రులపైనా కాకాణి దుర్భాషలాడారు. ఈ నేపథ్యంలో పోలీసులు మంగళవారం కాకాణి నివాసానికి వెళ్లి, ఆయనతో మాట్లాడిన అనంతరం నోటీసులు అందజేశారు. ఈ కేసుల్లో విచారణకు సహకరించాలని, అవసరమైన వివరాలు అందించాలని పోలీసులు స్పష్టం చేశారు. ఈ ఘటనతో నెల్లూరు జిల్లాలో రాజకీయం మరింత వేడెక్కింది.

నోటీసులపై కాకాణి..

పోలీసులు నోటీసులు ఇచ్చారని.. ఈరోజు(మంగళవారం) సాయంత్రమే విచారణకు రావాలని చెప్పారని మాజీ మంత్రి కాకాణి తెలిపారు. తాను సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలకు గాను విచారణకు పిలిచినట్లు చెప్పుకొచ్చారు. అయితే, ఏ అంశంలో తాను ఆరోపణలు చేశానో స్పష్టంగా చెప్పాలని పోలీసులను అడిగినట్లు తెలిపారు. ఏ అంశంలో విచారణకి రమ్మంటున్నారో చెబితే, వాటికి సంబంధించిన ఆధారాలు తీసుకువెళతానన్నారు. ఎఫ్ఐఆర్‌లో ఏ అంశం ఉందనేది స్పష్టత లేదన్నారు మాజీ మంత్రి. కేసుకు సంబంధించిన వివరాలు ఇస్తే, విచారణకు హాజరవుతానని కాకాణి గోవర్ధన్ స్పష్టం చేశారు.

# సిట్ నివేదికలో షాకింగ్ విషయాలు

**మొదటి పేజీ తరువాయి**

టెండర్ కండిషన్లు మార్చారు. దీంతో అర్హత లేని కంపెనీలకు టెండర్‌లో పాల్గొనే అవకాశం ఇచ్చారు. 2020-2023 మధ్య ఈ అర్హత లేని కంపెనీలే కల్తీ నెయ్యి సరఫరా చేశాయి.

**నిబంధనల రిలాక్సేషన్:** నెయ్యి సరఫరా సంస్థలకు కనీసం రూ.250కోట్ల టర్నోవర్ ఉండాలన్న నిబంధనను రూ.150 కోట్లకు తగ్గించారు. డైరీ రంగంలో 3 ఏళ్ల అనుభవం ఉండాలన్న నియమాన్ని ఏడాదికి కుదించారు. రోజుకు 4 లక్షల లీటర్ల పాలు సేకరణ నిబంధనను పూర్తిగా తొలగించారు. అలాగే, 12 టన్నుల వెన్న తీయాల్సిన నిబంధనను 8 టన్నులకు తగ్గించారు.

**టీటీడీ పర్చేజ్ కమిటీ పాత్ర:** పర్చేజ్ కమిటీలో ప్రత్యేక ఆహ్వానితులుగా చెవిరెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి పాత్రను సిట్ నిర్దిష్టంగా ప్రస్తావించింది. టెండర్ కండిషన్లు మొదలుకుని నెయ్యి సరఫరా వరకు ప్రతి అంశంలో ఉల్లంఘనలు జరిగాయని పేర్కొంది.

**అధికారుల బాధ్యత:** మొత్తం ప్రక్రియ తప్పుదారి పట్టడంలో ఎఫ్ఏ&సీఏఓ బాలాజీ, అడిషనల్ ఈవో ధర్మారెడ్డి, ఈవో అనిల్ కుమార్ సింఘాల్ బాధ్యులని సిట్ పేర్కొంది. అర్హత లేని డైరీల నుంచి కల్తీ నెయ్యి కొనుగోలు చేసి భక్తుల మనోభావాలు దెబ్బతీశారని నివేదికలో తెలిపారు.

**సీఎఫ్టీఆర్ఐ పరీక్షలు:** కల్తీ నెయ్యిపై పెద్దఎత్తున ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో 2022 మే 25న సెంట్రల్ ఫుడ్ టెక్నలాజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సీఎఫ్టీఆర్ఐ)కు శాంపిల్స్ పంపారు. పరీక్షల్లో వైష్ణవి డైరీ, బోలేబాబా డైరీల నుంచి వచ్చిన నెయ్యి కల్తీ అయినట్టు నిర్ధారణ అయింది. అయితే, అడిషనల్ ఈవో ధర్మారెడ్డి సహా అధికారులు ఈ నివేదికను పరిగణలోకి తీసుకోలేదు.

**వరుస మోసాలు:** వరుస తప్పిదాలు, మోసాలతో కల్తీ నెయ్యి సరఫరాకు అనేక దశల్లో టీటీడీ పెద్దలు సహకరించారని సిట్ తన దర్యాప్తులో తేల్చింది.

# వికసిత భారత్ ధ్యేయంగా కేంద్ర బడ్జెట్..

## ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకుడు డాక్టర్ దాసి నాగరాజు



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 3,(వార్త వేదిక సూర్య):** 2047 సంవత్సరానికి విశ్వ గురువుగా భారత్ ను చేయాలి అనే దిశగా ప్రయత్నిస్తున్న బిజెపి ప్రభుత్వం 2026-27 ఆర్థిక సంవత్సరంలో తీసుకున్న నిర్ణయాలు వికసిత భారత్ సాధనే ధ్యేయంగా ఉన్నాయని బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ దాసి నాగరాజు ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా దాసి నాగరాజు మాట్లాడుతూ 53.5 లక్షల కోట్లతో కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మల సీతారామన్ చరిత్రలో మొట్ట మొదటిగా తొమ్మిదవ సారి ఆదివారం బడ్జెట్ ను ప్రవేశ పెట్టిన వ్యక్తిగా గుర్తింపు పొందిందన్నారు.సుమారు 16 లక్షల కోట్ల రూపాయలు దేశంలో ప్రజల యొక్క మౌలిక వసతుల కోసం ఖర్చు చేస్తున్న ప్రభుత్వం కేవలం బిజెపి ప్రభుత్వమే అని తెలిపారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 2020 సంవత్సరంలో ప్రకటించిన ఆత్మ నిర్భర భారత్ ఆశయాలకు ఈ బడ్జెట్ పెద్దపీట వేసిందన్నారు. మేక్ ఇన్ ఇండియా, మేడ్ ఇన్ ఇండియా నినాదానికి ఈ బడ్జెట్ ఊతమిస్తుందన్నారు. తద్వారా దేశంలో లక్షలాది నిరుద్యోగ యువత ఉద్యోగాల కల్పనకు మార్గం ఏర్పడుతుందని తెలిపారు.వ్యవసాయానికి, రక్షణ రంగానికి పెద్ద పీట వేయడం శుభ సూచకమన్నారు.తెలంగాణ కాంగ్రెస్ మంత్రులు ప్రజలకు బడ్జెట్ తెలంగాణ కు కేటాయింపులు లేవని అసత్యాలు చెప్పుతున్నారని, ట్యాక్స్ డెవల్యూషన్ ద్వారా తెలంగాణ కేంద్ర ప్రభుత్వం నుంచి 33,180 కోట్లను కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. గత సంవత్సరంతో పోల్చితే 12 శాతం వృద్ధి అని తెలిపారు. కాంగ్రెస్ 2009 నుంచి 14 వరకు 800 కోట్ల రైల్వే బడ్జెట్ పెడితే.. బిజెపి ప్రభుత్వం ఒక్క 26-27 సంవత్సరానికే 5454కోట్లు బడ్జెట్ కేటాయించిందని తద్వారా హైదరాబాద్ కు నాలుగు హైస్పీడ్ రైళ్లు రానున్నాయని తెలిపారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా పేదలకు జరిగే విధంగా అత్యధిక నిధులు సమకూర్చిందని తెలిపారు. ఈశాన్య రాష్ట్రాల్లో బుద్ధిస్ట్ పుణ్యక్షేత్రాలను అభివృద్ధి చేయటానికి నిధులు కేటాయించడం శుభ పరిణామమని తెలిపారు. విపత్కర పరిస్థితుల్లో దేశం జిడిపిలో 7 శాతం వృద్ధిని సాధించడం బిజెపికి సాధ్యమని తెలిపారు. ఈ సందర్భంగా వికసితభారత్ రూపకర్త ప్రధాని నరేంద్ర మోడీ గారికి, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# సీఎం సభ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి ఫిబ్రవరి 3(వార్త వేదిక సూర్య):** 8వ తేదీన చెల్పూర్ గ్రామ పంచాయతీ పరిధిలో(రామప్ప కాలనీ ఎదురుగా) సీఎం సభ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కల్లెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.మంగళవారం ఎస్పి సంకీర్త్ తో కలిసి 8వ తేదీన చెల్పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని రామప్ప కాలనీ ఎదురుగా ఉన్న స్థలంలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ సంకీర్త్ కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా సభా స్థలం, వీఐపీ గ్యాలరీ, ప్రజల కోసం ఏర్పాటు చేయనున్న గ్యాలరీ, పార్కింగ్, రహదారి సౌకర్యాలు, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సరఫరా, వైద్య సదుపాయాలు, అగ్నిమాపక ఏర్పాట్లు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా, సజావుగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.జిల్లా ఎస్పీ సంకీర్త్ మాట్లాడుతూ, భద్రతా పరంగా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని, ట్రాఫిక్ నియంత్రణ, బందోబస్తు ఏర్పాటు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ హరికృష్ణ, ఆర్ అండ్ బి ఈఈ రమేష్ పాల్గొన్నారు.

# వ్యూహాలకు హస్తం పదును

- అత్యధిక పుర పీఠాలే లక్ష్యంగా పావులు
- నేటి నుంచి ప్రచారం ఉధృతం
- మంత్రులకు సీఎం దిశానిర్దేశం



**హైదరాబాద్ బ్యూరో, వార్త వేదిక సూర్య :** ఈ నెల 11న తెలంగాణలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక పుర పీఠాలను కైవసం చేసుకునేలా కాంగ్రెస్ శ్రేణులందరూ పని చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. మంగళవారం నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియతో పాటు బీ-ఫాం అందజేత కార్యక్రమాలు పూర్తయిన నేపథ్యంలో ఎన్నికల ప్రచారంలో అనుసరించాల్సిన వ్యూహాలపై సహచర మంత్రులతో చర్చించారు. మంగళవారం రాత్రి జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో పార్లమెంట్ వారీగా ఇంఛార్జిలుగా వ్యవహరిస్తున్న మంత్రులు, సీనియర్ నేతలతో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఇప్పటికే అభ్యర్థుల తరపున జోరుగా కొనసాగుతున్న ప్రచారం మరింత విస్తృతం చేయాలని ఆదేశించారు. వారం రోజులపాటు ప్రచారం నిర్వహించుకునేందుకు అవకాశం ఉండడంతో వ్యూహాలకు పదును పెట్టాలని చెప్పారు. ఆయా పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలో తాజా రాజకీయ పరిణామాలతో పాటు పార్టీ బలాబలాలు, ప్రచార వ్యూహాలు, అభ్యర్థుల ఎంపిక తదితర అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఇంఛార్జి మంత్రులు, సీనియర్ నాయకులు చర్చించారు. పార్లమెంటు నియోజక వర్గాల వారీగా తాజా పరిస్థితులపై చర్చించిన తర్వాత ఆయా మున్సిపాలిటీలల్లో పార్టీ పరంగా అనుసరించాల్సిన వ్యూహాలపై దిశానిర్దేశం చేశారు. ఇప్పటికే మున్సిపాలిటీల వారీగా డీసీసీ అధ్యక్షుల నుంచి పీసీసీ నివేదికలు తెప్పించుకుంది. ఆ నివేదికల ఆధారంగా సమీక్ష నిర్వహించారు.

# అనుమతి లేకుండా ర్యాలీలు తీస్తే కఠిన చర్యలు

## సిద్దిపేట సీపీ రష్మీ పెరుమాళ్



**సిద్దిపేట, ఫిబ్రవరి 03,వార్త వేదిక సూర్య:** మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా మంగళవారం జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా అమలు చేయనున్నట్లు సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎస్. రష్మీ పెరుమాళ్, ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, ప్రశాంతంగా మరియు నిష్పక్షపాతంగా నిర్వహించడమే లక్ష్యంగా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టిందని ఆమె పేర్కొన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజకీయ పార్టీలు లేదా అభ్యర్థులు నిర్వహించే ర్యాలీలు, బహిరంగ సభలకు సంబంధిత అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఏసీబీ నుండి ముందస్తు అనుమతి తీసుకోవడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. అలాగే, ప్రచారానికి ఉపయోగించే వాహనాలకు కూడా ముందస్తుగా దరఖాస్తు చేసుకుని అనుమతి పత్రాలు పొందాలని సూచించారు.నిబంధనలకు విరుద్ధంగా, అనుమతి లేకుండా ఎవరైనా సభలు లేదా ర్యాలీలు నిర్వహిస్తే వారిపై ఎన్నికల నిబంధనల ప్రకారం చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు. ఎన్నికల పవిత్రతను కాపాడటానికి, అభ్యర్థులు మరియు వారి మద్దతుదారులు చట్టాలను గౌరవించి, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# ఎన్నికల విధులకు గైర్హాజరైతే కఠిన చర్యలు

## రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి



**రంగారెడ్డి, ఫిబ్రవరి 3,వార్త వేదిక సూర్య :** రంగారెడ్డి జిల్లా ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా మంగళవారం పోలింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జనరల్ అబ్జర్వర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సమక్షంలో పూర్తి చేశారు. మంగళవారం జనరల్ అబ్జర్వర్ మయంక మిట్టల్ మరియు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణ రెడ్డి నేతృత్వంలో జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. జిల్లాలో నిర్వహించే మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి వార్డుల వారీగా ఎన్నికల విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులను, ఇతర అధికారులతో కూడిన బృందాలను, కౌంటింగ్ సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. వీరికి ఇప్పటికే మొదటి విడత శిక్షణను ఎంపిక చేసిన వివిధ కేంద్రాలలో మాస్టర్ ట్రైనర్స్ చే పోలింగ్ నిర్వహణపై శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని కలెక్టర్ అన్నారు. రెండవ విడత పోలింగ్ సిబ్బందికి తేదీ: 06-02-2026న వారికి కేటాయించిన కేంద్రాలలో రెండవ శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని, ఎవరైనా ఎన్నికల విధులకు గైర్హాజరు అయినట్లయితే ఎన్నికల నిబంధనలను అనుసరించి కఠిన చర్యలు తీసుకోబడుతాయని అని కలెక్టర్ హెచ్చరించారు. ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్, డీపీఓ సురేష్ మోహన్, జీఎం ఇండస్ట్రీస్ శ్రీలక్ష్మి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


# ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ గడువు

## నేడు ఎన్నికల అభ్యర్థుల జాబితా ప్రకటన

### స్వతంత్ర అభ్యర్థులకు గుర్తులు కేటాయించనున్న ఎస్ఈసీ

**హైదరాబాద్ బ్యూరో, వార్త వేదిక సూర్య :** మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో కీలక ఘట్టం ముగిసింది. అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకునేందుకు నిర్దేశించిన గడువు మంగళవారం ముగిసింది. ఈ నేపథ్యంలో, రాష్ట్ర ఎన్నికల సంఘం అభ్యర్థుల తుది జాబితాను రూపొందించే పనిలో నిమగ్నమైంది. మంగళవారం అర్ధరాత్రి లేదా బుధవారం ఉదయానికి అధికారికంగా పోటీలో ఉన్న అభ్యర్థుల పూర్తి వివరాలను ఎస్ఈసీ ప్రకటించనుంది. దీంతో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్ , బీజేపీ అభ్యర్థులతో పాటు, స్వతంత్ర అభ్యర్థులు ఎంతమంది బరిలో ఉన్నారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. పార్టీల తరపున పోటీ చేసే వారికి ఆయా పార్టీ గుర్తులు ఉండగా, భారీ సంఖ్యలో బరిలో ఉన్న స్వతంత్ర అభ్యర్థులకు గుర్తులను కేటాయించే ప్రక్రియను ఎన్నికల అధికారులు ప్రారంభించారు. మంగళవారం రాత్రి వరకు స్వతంత్ర అభ్యర్థులందరికీ ఎన్నికల చిహ్నాలను కేటాయించి, వారికి ధ్రువీకరణ పత్రాలను అందజేసేందుకు ఎస్ ఈ సీ కసరత్తు చేపడుతున్నది. మరోవైపు.. ఎన్నికల గుర్తు పొందిన వెంటనే అభ్యర్థులు తమ ప్రచారాన్ని ముమ్మరం చేసేందుకు సిద్ధవుతున్నారు. మున్సిపల్ ఎన్నికలకు ఈ నెల 11న పోలింగ్ జరుగనుండగా.. ఓట్ల లెక్కింపు, ఫలితాలు ఫిబ్రవరి 13 వెలువడనున్నాయి. కాగా ఫిబ్రవరి 16న 116 మున్సిపాలిటీల్లో చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నిక, 7 కార్పొరేషన్లలో మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక ఉండనుంది.మొత్తం 52,43,000 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ ఎన్నికలు పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో జరిగేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఈసీ అధికారులు తెలిపారు. పోలీస్ యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ సమస్యాత్మక ప్రాంతాల్లో గట్టి భద్రత కల్పిస్తామన్నారు. రిటర్నింగ్ అధికారులకు సహకరించాలని పార్టీలను కోరారు. కాగా, ప్రధాన రాజ కీ య పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలకు ఈ ఎన్నికలు అత్యంత కీలకంగా మారాయి. పట్టణ ఓటర్ల తీర్పు ఎలా ఉండబోతుందనేది ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.

# భారీగా తగ్గుతున్న బంగారం..



**హైద్రాబాద్, వార్త వేదిక సూర్య:** బంగారం ధర భారీగా తగ్గుతోంది. ముఖ్యంగా పసిడి ధరలు అంతర్జాతీయ మార్కెట్లలో విపరీతంగా తగ్గిపోతున్నాయి. తాజాగా ఫిబ్రవరి రెండో తేదీ సోమవారం చూసినట్లయితే బంగారం ధరలు ఇలా ఉన్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలో ఒక ఔన్స్ బంగారం ధర ప్రస్తుతం 4,751 డాలర్లు పలుకుతోంది. ఉదయం నుంచి గమనించినట్లయితే దాదాపు 139 డాలర్లు బంగారం ధర పతనం అయినట్లు చూడవచ్చు.ఇంకా దేశీయ మార్కెట్లలో గమనించినట్లయితే 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర ప్రస్తుతం 1,46,600 రూపాయలు పలుకుతోంది.ఉదయం నుంచి గమనించినట్లయితే దాదాపు 4,417 రూపాయలు బంగారం ధర తగ్గినట్లు గమనించవచ్చు.బంగారం ధరలు భారీగా తగ్గడానికి ప్రధానంగా అంతర్జాతీయ మార్కెట్లలో చోటుచేసుకున్నటువంటి పరిణామాలు కారణంగా చెప్పవచ్చు.ముఖ్యంగా అమెరికా ఈక్విటీ మార్కెట్లలో లాభాలు చోటు చేసుకుంటున్నా నేపథ్యంలో ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను బంగారం నుంచి తరలిస్తున్నారు.ఈ కారణంగానే బంగారం ధర తగ్గుతుంది అని చెప్పవచ్చు.

# 2 బీహెచ్‌కే గృహ లబ్ధిదారులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి ఫిబ్రవరి 3(వార్త వేదిక సూర్య) :** జిల్లాలోని 2 బీహెచ్‌కే గృహ సముదాయాల్లో లబ్ధిదారులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టర్ చాంబర్‌లో గృహ నిర్మాణ, పంచాయతీ రాజ్ (పీఆర్), రోడ్లు భవనాలు, గిరిజన ఇంజినీరింగ్, మిషన్ భగీరథ, విద్యుత్తు శాఖల అధికారులతో మౌలిక సదుపాయాలు కల్పనపై సమీక్ష సమావేశంనిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2 బీహెచ్‌కే కాలనీల్లో అంతర్గత రహదారులు, త్రాగునీటి సరఫరా, డ్రైనేజీ, విద్యుత్ సదుపాయాలు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల కల్పనలో జాప్యం జరగకుండా సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రతి శాఖ తమ పరిధిలోని పనులను నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తి చేయాలని ఆదేశించారు.అలాగే పెండింగ్‌లో ఉన్న పనులపై సమగ్ర నివేదిక సిద్ధం చేసి తదుపరి సమావేశంలో సమర్పించాలని, సమస్యలు ఉన్న చోట తక్షణ పరిష్కార చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, పి ఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఈ ఈ రమేష్, మిషన్ భగీరథ ఈ ఈ శ్వేత, విద్యుత్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సాఫ్ట్ వేర్ ఉద్యోగిణి ఆత్మహత్య

## అమ్మపై బెంగతో సూసైడ్

**హైదరాబాద్ బ్యూరో, (వార్త వేదిక సూర్య) :** హైదరాబాద్ లో విషాదం చోటుచేసుకుంది. సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తూ నెలకు లక్షరూపాయలు సంపాదిస్తూ హాయిగా జీవితం ఎంజాయ్ చేయాల్సిన అమ్మాయి హుస్సేన్ సాగర్లో దూకి ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపుతోంది.పెళ్లి చేసుకుంటే అనారోగ్యంతో ఉన్న తన తల్లి.. ఎక్కడ ఒంటరై పోతుందేమోనని బెంగతో ఆత్మహత్య చేసుకోవడం అందరినీ కలిచివేస్తోంది.అసలేం జరిగిందంటే..?ఆదివారం హుస్సేన్ సాగర్లో దూకి ఆత్మహత్య చేసుకున్న యువతిని పోలీసులు సోమవారం ట్రేస్ అవుట్ చేశారు. లేక్ ఇన్స్పెక్టర్ ఆర్. వెంకటేశ్వర్లు వివరాల ప్రకారం.. ఆదిలాబాద్ బైంసాకు చెందిన విజయలక్ష్మి (26) తన తండ్రి చనిపోవడంతో తల్లితో కలిసి కూకట్పల్లిలోని మోతి నగర్లో అద్దెకు ఉంటోంది. ఓ ప్రైవేట్ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూ నెలకు లక్ష రూపాయల జీతం తీసుకుంటోంది.తల్లి పూర్తిగా అనారోగ్యంతో ఉండడంతో ఆమె బాగోగులు చూసుకుంటోంది. కజిన్ బ్రదర్స్ వీరికి అండగా ఉంటూ విజయలక్ష్మికి పెండ్లి సంబంధాలు చూస్తున్నారు. దీంతో 'నేను పెండ్లి చేసుకుని వెళ్లిపోతే తల్లికి చాలా ఇబ్బంది అవుతుంది' అనే ఆలోచనతో ఆమె అనేకసార్లు మదన పడేదని బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో ఏం చేయాలో తెలియక తన ల్యాప్టాప్లో 'ఆత్మహత్య ఎలా చేసుకోవాలి' అని సెర్చ్ చేసింది.జనవరి 31న రాపిడో టూ వీలర్ బుక్ చేసుకుని మధ్యాహ్నం 12:30 గంటలకు ట్యాంక్ బండ్ చేరుకుని అన్నమయ్య విగ్రహం వద్ద హుస్సేన్ సాగర్లో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ఆమె కజిన్బ్రదర్స్ కూకట్‌పల్లి పీఎస్లో ఫిర్యాదు చేయగా, డెడ్బాడీని ట్రేస్ చేశారు. ల్యాప్టాప్లో ఆత్మహత్య ఎలా చేసుకోవాలనే సెర్చ్ కనిపించినట్లు లేక్ పోలీసులు తెలిపారు. తల్లి అనారోగ్యం, పెండ్లి సంబంధాలు మానసిక బాధతో విజయలక్ష్మి ఆత్మహత్య చేసుకున్నట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు.

# కేంద్ర బడ్జెట్ పై అసత్య ప్రచారం వద్దు

## ప్రతిపక్షాలకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హితవు



**హైదరాబాద్ బ్యూరో, (వార్త వేదిక సూర్య) :** కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలకు మేలు జరిగేలా ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ఉచితాల కోసం ప్రవేశ పెడుతున్నారని విపక్ష పార్టీలు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే బడ్జెట్ ప్రవేశ పెడతారనే ప్రజల ఆలోచనకు, భావనకు భిన్నంగా ఈ బడ్జెట్ రూపొందించామన్నారు. యువతకు, గ్రామీణ ప్రాంతాల వారికి ఉపాధి అవకాశాలు, పరిశోధనలు, పెట్టుబడులు ఆకర్షించేందుకు ఉందన్నారు. మంగళవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్థిక పరిశోధకులు, మేధావులు, అవగాహన కలిగిన వారి మన్ననలు పొందిన బడ్జెట్ అని, రాష్ట్రాల వారీగా కాకుండా, దేశ అభివృద్ధిని కోసం బడ్జెట్ ఉన్నట్లు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనసాగిస్తున్నామన్నారు. గ్రామ పంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థలకు సరిపడా నిధులను కేటాయించామని వాటికి ఎప్పటికప్పుడు అభివృద్ధి పనులకు కావాల్సిన నిధులు అందుతాయి. ఐటీ హబ్, ఎడ్యుకేషనల్ హబ్, డిజిటల్ హబ్, హైస్పీడ్ రైల్ కారిడార్ హబ్, సెమీ కండక్టర్ హబ్ , డేటా సెంటర్ హబ్, మెడికల్ హబ్, వంటివి వాటితో హబ్స్ ఆఫ్ హబ్ హైదరాబాద్ అవతరించిందని తెలిపారు.తెలంగాణలో ఉన్న 23 లక్షల ఎంఎస్ఎంఈలకు ఈ బడ్జెట్ ద్వారా లబ్ధి చేకూరుతుందని కేంద్ర మంత్రి అన్నారు. వచ్చే ఐదేళ్ల కోసం రూ.10 వేల కోట్లతో ప్రకటించిన బయో ఫార్మా ద్వారా ఫార్మా కేపిటల్ గా ఉన్న మన హైదరాబాద్ నగరానికి చాలా మేలు జరగనుంది. వీబీ జీ రామ్‌ఉపాధి పథకానికి బడ్జెట్‌లో 9 శాతం నిధులు కేటాయించామన్నారు. ప్రతి జిల్లాకు ఒక బాలికల వసతి గృహం నిర్మించనున్నట్లు, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన-అర్బన్ కింద తెలంగాణకు 1.3 లక్షల ఇళ్లకు ఇంటికి రూ. లక్షన్నర చొప్పున రూ.2,190 కోట్లు కేటాయించనుంది. తెలంగాణలో దాదాపు 5 వేల కిలోమీటర్ల మేర జాతీయ రహదారుల నిర్మాణం పూర్తి చేశామని ఇంకా నుంచి రూ.2,471.76 కోట్ల వ్యయంతో 64 కిలోమీటర్ల పొడవున ఆర్మూర్- జగిత్యాల జాతీయ రహదారి నిర్మాణం జరగనుంది. రూ.3,175 కోట్ల వ్యయంతో మహబూబ్‌నగర్-గూడెబల్లూరు మధ్య 80 కిలోమీటర్ల మేర రహదారి విస్తరణ చేపట్టనున్నారు. 231 కిలోమీటర్ల మేర ఆరు లేన్లతో హైదరాబాద్-విజయవాడ మధ్య రూ.10,297 కోట్లతో రహదారి నిర్మించనున్నారు. హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్డు (ఉత్తర భాగం)కు రూ.21,629 కోట్లను కేంద్రం కేటాయించింది. రాష్ట్రంలో 1242 కిలోమీటర్ల మేర రైల్వే లైన్లలో కవచ్ వ్యవస్థ ఏర్పాటు చేసేందుకు మంజూరు కాగా, ఇప్పటి వరకు 627 కిలోమీటర్ల మేర పూర్తి అయింది. 410 కిలోమీటర్ల మేర పనులు త్వరలోనే పూర్తి కానున్నాయని అన్నారు.కవచ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ సికింద్రాబాద్‌లో ఏర్పాటు అవుతోందని, దేశంలో 7 హైస్పీడ్ రైల్ ఎలివేటెడ్ కారిడార్స్ ప్రకటిస్తే అందులో మూడు మన హైదరాబాద్ నగరం నుంచే ప్రారంభం అవుతున్నాయన్నారు. ఎయిర్ పోర్టుల అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని, మేడారానికి రూ. 3 కోట్లకు పైగా నిధులను కేటాయించిందని వెల్లడించారు. గనుల కేటాయింపులో టెండర్లు వేసే ముందు సైట్ విజిట్ చేయాలనేది దేశ వ్యాప్తంగా ఉన్న రూల్ ప్రజలకు మేలు చేస్తుంది. దీనిని రాష్ట్ర ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని ఆరోపించారు. 17 కంపెనీలు విజిట్ చేస్తే ఒక్కరికి కూడా సర్టిఫికెట్ ఇవ్వలేదని, నైనీ కోల్ బ్లాక్ విషయంలో మంత్రులు రెండు వర్గాలుగా విడిపోయి గొడవలు పెట్టుకుంటున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. .

# ఒత్తిడికి గురికావద్దు

**నల్లగొండ, వార్త వేదిక సూర్య :**

పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల సమయంలో విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా ఇష్టంగా చదవాలని బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఈ శ్రీధర్ అన్నారు. బీసీ గురుకుల, హాస్టల్ విద్యార్థులకు 8వ తరగతి నుంచే ఇంగ్లీష్ లో ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించాలని అధ్యాపకులకు సూచించారు. మంగళవారం నల్లగొండ కలెక్టరేట్ సమావేశ మందిరంలోబీసీ హాస్టల్స్, రెసిడెన్షియల్ వెల్ఫేర్ స్కూల్స్, గురుకుల విద్యాసంస్థల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు పరీక్షల్లో వెనుకబడటానికి ప్రధాన కారణం ఇంగ్లీష్ భాషపై సరైన అవగాహన లేకపోవడమేనని పేర్కొన్నారు.విద్యార్థుల్లో చిన్న తరగతుల నుంచే రీడింగ్, రైటింగ్, స్పీకింగ్ స్కిల్స్‌ను పెంపొందించేలా శిక్షణ ఇవ్వాలని సూచించారు. 8 వ తరగతి నుంచే ఇంగ్లీష్‌పై పట్టు సాధిస్తే టెన్త్, ఇంటర్ దశలో పరీక్షల భయం తగ్గి మెరుగైన ఫలితాలు సాధించగలుగుతారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రైవేట్ పాఠశాలలతో పోలిస్తే గురుకుల విద్యా విధానం మెరుగైనదని ప్రిన్సిపల్ సెక్రటరీ స్పష్టం చేశారు.

గురుకులాల్లో విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన వాతావరణం, నాణ్యమైన బోధన, వ్యక్తిగత శ్రద్ధ లభిస్తోందని అన్నారు. గురుకుల విద్యా సంస్థల్లో విద్యార్థుల అకడమిక్ ప్రగతితో పాటు సమగ్ర వ్యక్తిత్వ వికాసం జరుగుతోందని, ఈ విధానాన్ని మరింత బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు. మహాత్మా జ్యోతిరావు పూలే సెక్రెటరీ బడుగు సైదులు మాట్లాడుతూ విద్యార్థులకు ఇంగ్లీషు, మ్యాథ్స్ శిక్షణ, ప్రత్యేక తరగతులు నిర్వహించి భవిష్యత్తులో కాంపిటీటివ్ ఎగ్జామ్స్ లో విజయం సాధించేలా తీర్చిదిద్దాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, ఆహార పదార్థాలు కల్తీ జరగకుండా సిబ్బంది తమ విధులను బాధ్యతగా నిర్వహించాలన్నారు . పేరెం ట్స్ మీటింగ్ తప్పక పెట్టాలని , సొంత బిల్డింగ్ ఉన్న హాస్టల్లో మౌలిక సదుపాయాలు కావలసిన రిపేరు చేస్తామని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి సంజీవ, ఉమ్మడి జిల్లాల ఆర్ సిఓ స్వప్న పాల్గొన్నారు.




# అభివృద్ధి విషయంలో వెనుకడుగువేయం : ఎమ్మెల్యే పద్మారావుగౌడ్

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 3(వార్త వేదిక సూర్య) :** అభివృద్ధి విషయంలో వెనుకడుగువేయమని మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ అన్నారు. మంగళవారం బౌద్ధనగర్ డివిజన్ పరిధిలోని అశోక్ నగర్,లలిత నగర్,శకుంతల స్కూల్,ఈశ్వరి బాయి నగర్,అంబర్ నగర్ ప్రాంతాల్లో రూ.94.20 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, అలాగే బౌద్ధనగర్ కనకదుర్గ ఆలయం వద్ద రూ.55 లక్షల వ్యయంతో నాలా బాక్స్ డ్రెయిన్ నిర్మాణ పనులకు స్థానిక కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... బిఆర్ఎస్ పార్టీ తోనే అభివృద్ధి పనులు సాధ్యమని ధీమా వ్యక్తం చేశారు. అదేవిదంగా రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని పేర్కొన్నారు. అనంతరం విస్తృతంగా పర్యటించిన పద్మారావు గౌడ్,ప్రజల నుంచి వినతులు స్వీకరించి పలు సమస్యలపై స్పందిస్తూ సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కంది నారాయణ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజేష్, పాకసాయి, రామచంద్ర, సాయి యాదవ్, జల సాయి, క్రాంతి, సుజాత, సుమలత, లత, ఫారిద, గీతా, మంజుల, రేణుక తదితరులు పాల్గొన్నారు



# మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరడం ఖాయం

**మొయినాబాద్ ను చిల్కూర్ మున్సిపాలిటీగా పేరు మారుస్తాం**

**చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి**

**మొయినాబాద్ మున్సిపాలిటీ ఫిబ్రవరి 3 (వార్తా వేదిక సూర్య ) :** మొయినాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరడం ఖాయమని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని చిలుకూరు లోగల ఇంద్రారెడ్డికాలనీలో మంగళవారం మున్సిపల్ ఎన్నికల నేపధ్యంలో భాగంగా ప్రచారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించుకోవాలని, ఆవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొన్నారు. గతంలో చేవెళ్లలో కేవలం ముగ్గురు సర్పంచులే ఉన్నారని, కానీ నేడు ఆ సంఖ్య 30కి చేరిందని, కార్యకర్తలకు గుర్తు చేశారు. ఇదే ఉత్సహానికి మరికొంత తోడై కష్టపడితే మొయినాబాద్ మున్సిపాలిటీపై కాషాయ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఓటర్లు కూడా ఆలోచిస్తున్నారని, ఏ పార్టీకి ఓటు వేస్తే ఎవరికి న్యాయంజరుగుతుందోప్రజలుకూడాఆలోచిస్తున్నారని అన్నారు. బీజేపీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించుకుంటే కాలనీలో మౌలిక వసతుల కల్పనతో పాటు కమ్యూనిటీ హాలు, వాటర్ ట్యాంక్, ఏర్పాటు చేసి సివరేజ్ సమస్యలను పరిశరిస్తామని హామీ ఇచ్చారు. బీజేపీ మొయినాబాద్ మున్సిపల్ ఛైర్మన్ పదవి కైవసం చేసుకున్న అనంతరం మొయినాబాద్ మున్సిపా లిటీగాఉన్నపేరునుచిల్కూర్మున్సిపాలిటీగామారుస్తామనిఅన్నారు కార్యక్రమంలో 22వ వార్డు బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థి గున్నాల గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.చిలుకూరులో పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కేఎస్.రత్నం, సరూర్నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్, బీజేపీ సీనియర్ నాయకులు అంజన్ కుమార్ గౌడ్, కంజర్ల ప్రకాష్, ఛాన్వేలి ప్రభాకర్ రెడ్డి, గున్నల గోపాల్ రెడ్డి, మోర నరసింహారెడ్డి, మంచిరేవుల శ్రీరాములు, దర్గా నరేందర్, సహదేవ్ గౌడ్, మండల బీజేపీ అధ్యక్షుడు దారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు





# కౌన్సిల్‌లో అవకతవకలపై సమగ్ర విచారణ జరపాలి

**డైరెక్టర్ విజిలెన్స్‌కు బీఆర్ఎస్ వినతి**



**మైలర్ దేవ్ పల్లి ఫిబ్రవరి 3 ( వార్త వేదిక సూర్య) :** మణికొండ మున్సిపల్ కౌన్సిల్‌లో గడచిన ఐదు సంవత్సరాల కాలంలో జరిగిన పలు అవకతవకల వల్ల ప్రభుత్వ ఖజానాకు భారీగా నష్టం వాటిల్లిన విషయాన్ని డైరెక్టర్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఏ.ఆర్. శ్రీనివాస్ ఐపీఎస్‌ను కలిసి మణికొండ బీఆర్ఎస్ పార్టీ నాయకులు వివరించారు. ఈ మేరకు సంబంధిత అంశాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు.ప్రధానంగా నెమలి నగర్ ప్రాంతంలో ప్రభుత్వ నిధులతో మౌలిక సదుపాయాలు కల్పించినప్పటికీ అక్కడ ఉన్న పలు ఇండ్లకు ఇప్పటివరకు ఇంటి నెంబర్లు కేటాయించకపోవడంతో ఆస్తి పన్ను రూపంలో ప్రభుత్వానికి భారీగా నష్టం జరిగిందని వారు తెలిపారు. అలాగే టి.డీ.ఆర్‌లు, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల జారీ విషయంలో పెద్ద ఎత్తున అవకతవకలు చోటు చేసుకున్నాయని, ఇంజనీరింగ్ విభాగంలోనూ భారీ కుంభకోణాలు జరిగాయని ఆరోపించారు.ఇక ఐదు కోట్ల రూపాయల అంచనాతో మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణానికి టెండర్లు పిలిచి, భవనం పూర్తయ్యే సరికి వ్యయం 250 శాతం పెరిగి సుమారు రూ.18.50 కోట్లకు చేరిందని పేర్కొన్నారు. అదేవిధంగా లక్ష్మీనగర్ – అంజలి గార్డెన్స్ రోడ్డు నిర్మాణంలోనూ తీవ్ర అవకతవకలు జరిగాయని తెలిపారు. ఈ అన్ని అంశాలపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మణికొండ బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో స్థానిక అధ్యక్షుడు సీతారం ధూళిపాళతో పాటు కుంభగల్ల ధనరాజ్, గుట్టమీద నరేందర్, బొమ్ము ఉపేందర్నాథ్ రెడ్డి, అందె లక్ష్మణ్ రావు, గోరుకంటి విఠల్, భానుచందర్, జైరామ్, షేక్ ఆరిఫ్, సుమ నళిని, బాబురావు, సయ్యద్ రఫీక్, మంజుల, దేవి ప్రియా, బాలాజీ, వీరుసింగ్, ఎర్రోళ్ల నాగేశ్, మొహమ్మద్ దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలి

**కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్**

**సికింద్రాబాద్, ఫిబ్రవరి 3, వార్త వేదిక సూర్య :** మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ ను మంగళవారం మోండా మార్కెట్ డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం డివిజన్ పరిధిలో ఉన్న పెండింగ్ పనుల పై చర్చించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు ఉన్నారు



# ఆర్‌ఏం 9 న్యూస్ క్యాలెండర్ ఆవిష్కరణ

**యాదాద్రి భువనగిరి / వార్త వేధిక సూర్య:–** ఆర్ ఏం 9 న్యూస్ , బహుజన 99 టివి 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను బీజేపీ జిల్లా నాయకులు రేణుక భూరెడ్డి జనమేజయ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీడియా సంస్థలు ప్రజల వైపు ఉండాలని వారి సమస్యలను ప్రభుత్వాలకు తెలియజేయడంలో కీలకపాత్ర పోషించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఏం 9 న్యూస్ ప్రతినిధి గుర్రాల నాగరాజు పాల్గొన్నారు.

**బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు గంధమల్ల లింగస్వామి**

ఆర్ ఏం 9 న్యూస్ , బహుజన 99 టివి 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను బహుజన్ సమాజ్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అద్యక్షుడు గంధమల్ల లింగస్వామి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీడియా సంస్థలు ప్రజల వైపు ఉండాలని వారి సమస్యలను ప్రభుత్వాలకు తెలియజేయడంలో కీలకపాత్ర పోషించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఏం 9 న్యూస్ ప్రతినిధి గుర్రాల నాగరాజు పాల్గొన్నారు.

**మాటూరు సర్పంచ్ జన్నె సిద్దులు**

ఆర్ ఏం 9 న్యూస్ , బహుజన 99 టివి 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మోటకొండూరు మండల మాటురు గ్రామ సర్పంచ్ జన్నె సిద్దులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీడియా సంస్థలు ప్రజల వైపు ఉండాలని వారి సమస్యలను ప్రభుత్వాలకు తెలియజేయడంలో కీలకపాత్ర పోషించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఏం 9 న్యూస్ ప్రతినిధి గుర్రాల నాగరాజు పాల్గొన్నారు.

**సిపిఐ మండల కార్యదర్శి గాదగానీ మాణిక్యం**

ఆర్ ఏం 9 న్యూస్ , బహుజన 99 టివి 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను సిపిఐ మోటకొండూరు మండల కార్యదర్శి గాదగాని మాణిక్యం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీడియా సంస్థలు ప్రజల వైపు ఉండాలని వారి సమస్యలను ప్రభుత్వాలకు తెలియజేయడంలో కీలకపాత్ర పోషించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఏం 9 న్యూస్ ప్రతినిధి గుర్రాల నాగరాజు పాల్గొన్నారు.









# అర్థిక సహాయం అందజేత

**వలిగొండ :జనవరి 3 (వారా వేదిక సూర్య)** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పహిల్వాన్ పూర్ గ్రామానికి బొడ్డుపల్లి యాదయ్య హార్ట్ స్ట్రోక్ తో మరణించారు , మంగళవారం వారి యొక్కకుటుంబ సభ్యులకి ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో 5000 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, గ్రామ యువత, ఏజేఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పొడిచేడులో ప్రజాబాట..

**మోత్కూరు: ఫిబ్రవరి 3 (వార్తావేదిక సూర్య)** మండలంలోని పొడిచేడులో నెలకొన్న విద్యుత్ సమస్యల పరిష్కారానికై ఏ డి ఈ బాలు నాయక్, ఏఈ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. మంగళవారం నాడు ప్రజాబాటలో భాగంగా పొడిచేడు గ్రామంలో అన్ని కాలనీలో ఇంటింటికి తిరిగి సమస్యలను కరెంట్ పోల్స్ పలుచోట్ల ఏర్పాటు పై గుర్తించారు. ఈ సందర్భంగా ఆ గ్రామ సర్పంచ్. జిట్ట సైదులు, ఉప సర్పంచ్ బండ లింగయ్య వార్డు సభ్యులు పీ. ఏ .సి.ఎస్ మాజీ చైర్మెన్ పేలపూడి వెంకటేశ్వర్లు వీధి లైట్లు ఆన్ ఆఫ్, థర్డ్ వైర్ 2,4 కె . ఎం. 60 కరెంట్ పోల్స్ నాటి ఉన్న 14 కేబుల్ పోల్స్ అదనపు కొత్త పోల్స్ 26 లూజ్ లైన్స్ 3 కావాలని విద్యుత్ అధికారులకు వినతి పత్రాన్ని అందజేసినట్లు సర్పంచ్ సైదులు ఒక ప్రకటనలో తెలిపారు.




# వర్తక సంఘం జేఏసీ వినతి పత్రం

**వలిగొండ:ఫిబ్రవరి 3 (వార్తా వేదిక సూర్య)** వలిగొండ మండల వర్తక సంఘం ఆధ్వర్యంలో వర్తక సంఘ జేఏసీ ఆధ్వర్యంలో వర్తక సంఘ నాయకులు మంగళవారం స్థానిక తహసిల్దార్ జి దశరథ, మండల అభివృద్ధి పరిషత్ అధికారి జలంధర్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ యుగంధర్ గౌడ్, సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డిలకు వేరువేరుగా వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వర్తక సంఘ మండల అధ్యక్షుడు బెలిదే శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా వ్యాపారాన్ని నమ్ముకుని జీవనం సాగిస్తున్న మాకు ఇతర రాష్ట్రాలకు చెందిన వారు లాభార్జనే ధ్యేయంగా నాసిరకం వస్తువులను తీసుకువచ్చి వ్యాపార సముదాయాలకు అధిక అద్దెలు చెల్లించడం వల్ల స్థానికులకు వ్యాపారం చేయడానికి అద్దె భవనాలు లేక అప్పుల పాలవుతున్నారని, కావున ఇతర రాష్ట్రాల వారిని కట్టడి చేసి స్థానిక వ్యాపారులకు చేయూతనివ్వాలని స్థానికులను కోరుతున్నామని, ఇతర రాష్ట్రాల వారు స్థానికంగా వ్యాపారం చేయకుండా అధికారులు కట్టడి చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షుడు బాలా చారి, బీసీ సంఘంమండల అధ్యక్షుడు సాయిని యాదగిరి, గంజి వెంకటేశం,గజ్జల అమరేందర్, లెనిన్, నామాల జగన్,గంజి ఉపేందర్, అప్పిశెట్టి సంతోష్, బడుగు లింగస్వామి, తదితర వర్తక సంఘం నాయకులు పాల్గొన్నారు.



# సిపిఎం అభ్యర్థికి మద్దతుగా మిత్ర పక్షాల ప్రచారం

**మోత్కూరు ; ఫిబ్రవరి 3 (వార్తా వేదిక సూర్య ):** మోత్కూరు మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి కోసం 8వ వార్డు నుండి బిఆర్ఎస్ మద్దతుతో పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థి కూరపాటి జయమ్మను అధిక మెజార్టీతో గెలిపించాలని, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు గౌడ్ ప్రజలను కోరారు. మంగళవారం 8వ, వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మున్సిపాలిటీ లో ప్రజా సమస్యల పరిష్కారానికి, స్థానిక సమస్యలపై నిరంతరం పోరాడుతున్న పార్టీ సిపిఎం పార్టీనేనని అన్నారు. 8వ ,వార్డు అభ్యర్థి జయమ్మ మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధి లక్ష్యంగా నిర్ణయించుకొని బరిలో ఉన్నామని తెలిపారు.

8వ వార్డులోని ప్రజలు సిపిఎం పార్టీ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి తనను గెలిపిస్తే, మోత్కూరు లోని పెండింగ్ సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, మద్దె పురం రాజు, రాచకొండ రాములమ్మ, మండల కార్య దర్శి గుండు వెంకటనర్సు, స్థానిక సీపీఎం,బి.ఆర్ ఎస్ నాయకులు కూరపాటి రాములు, జయమ్మ, గంగుల రాములు, ఎలగందుల సత్యనారాయణ, పసు నూరి యాదయ్య, గుండు లక్ష్మి, పోచం లక్ష్మణ్ పాల్గొన్నారు.



# బీజేపీ బీఫామ్ అభ్యర్థుల జాబితా విడుదల

**మోత్కూరు; ఫిబ్రవరి 3 (వార్తా వేదిక సూర్య ):** భారతీయ జనతా పార్టీ (భాజపా ) మున్సిపల్ ఎన్నికల్లో భాజపా పక్షాన పోటీ చేయనున్న అభ్యర్థులకు బీ పామ్ లను ఆ పార్టీ రాష్ట్ర ఎన్నికల ఇంచార్జి డాక్టర్ సమత మంగళవారం నాడు భాజపా మున్సిపల్ ఎన్నికల కార్యాలయంలో అందజేశారు . 1వ, వార్డు మోత్కూరు బ్రహ్మాచారి, 2వ, వార్డు పత్తి ఉమా, 3వ,వార్డు బెల్లంకొండ ఆంజనేయులు, 4వ,వార్డు, దొంతరబోయిన ధనలక్ష్మి , 5వ,వార్డు బద్దం నిషిత, 6వ, వార్డు కందుకూరి నవనీత , 7వ, వార్డు ఏశబోయిన రమణ 8వ,వార్డు ఎడ్ల రమాదేవి, 9వ,వార్డు అభ్యర్థి మరాఠి విజయలక్ష్మి , 10 వార్డు గొడుగు చంద్రమౌళి, 11వార్డు పోచం సోమయ్య, 12 వార్డు మధు సోమేశ్వరి లు బీఫామ్ అందుకున్న వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా నియోజవర్గ ఇంచార్జి కడియం రామచంద్రయ్య, జిల్లా నాయకులు కొనతం నాగార్జున రెడ్డి, గౌరవ్ శ్రీనివాస్ గుప్తా, ఏనుగు జితేందర్ రెడ్డి, కూరాకుల వెంకన్న, మోత్కూరు అడ్డగుడూరు మండలాల అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్,ననుబోతు సైదులు, అన్నెపు సత్యనారాయణ బీసు మధు, పాల్గొన్నారు.





# ఘనంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జన్మదిన వేడుకలు

**పాలకుర్తి ఫిబ్రవరి : 3 (వార్త వేదిక సూర్య)**పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జన్మదినం సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గ యువజన అధ్యక్షులు రాజేష్ నాయక్ మరియు యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ అశోక్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేకంగా రూపొందించిన ఫోటో ఫ్రేమ్‌ను బహుమతిగా అందజేశారు. ప్రజాసేవలో నిత్యం నిబద్ధతతో ముందుకు సాగుతున్న యశస్విని రెడ్డి గారి నాయకత్వం మరింత బలపడాలని, ప్రజల ఆశీర్వాదాలతో ఆమె మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి హర్షాతిరేకాలతో స్వీకరించి, కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ ,మండల అధ్యక్షులు గిరగానీ కుమార స్వామి గౌడ్, మండల యువజన అధ్యక్షులు మాదాసు హరీష్, గిర్ని తండా సర్పంచ్ ధరావత్ సుధీర్, మాసంపల్లి సాత్విక్ పటేల్ , గణేష్ తదితరులు పాల్గొన్నారు.




# మోదీ విధానాలపై ఉద్యమాలకు సిద్ధం కావాలి

- మోదీ మెడలు వంచేంతవరకు ఉద్యమాలు ఆగవు
- సీఐటీయూ జిల్లా నాయకుడు జెర్రిపోతుల ధనంజయ



**చండూరు ఫిబ్రవరి 3 : వార్తా వేదిక సూర్య:** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్య ఉద్యమాల తో మోడీ మెడలు వంచుతామని సిఐటియు జిల్లా నాయకులు జెర్రిపోతుల ధనుంజయ అన్నారు. మంగళవారం చండూరు మండల కేంద్రంలో హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలోమే 12న జరిగే దేశవ్యాప్త సమ్మె కరపత్రంను ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా వ్యతిరేక విధానాలు వేగంగా అమలు చేస్తుందని విమర్శించారు. రైతాంగం కార్మిక వర్గం తమ హక్కుల కోసం పోరాడుతుంటే ఇవేమీ పట్టించుకోకుండా కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా వ్యవహరిస్తుందన్నారు. వారి లాభాల కోసమే ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటుపరం చేస్తుందన్నారు. బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్నటువంటి 44 కార్మిక చట్టాలలో 29 చట్టాలను 4 లేబర్ కోడ్స్ మార్పు చేయడం దుర్మార్గమన్నారు. ఈ కోడ్స్ అమలు జరిగితే కార్మికులు బానిసలుగా మారతారని అన్నారు.ఈ కోడ్స్ వల్ల కార్మికులు సమ్మె చేసే హక్కు,సంఘం పెట్టుకునే హక్కు, జీతభత్యాల కోసం భేరసారాల హక్కు కోల్పోతారన్నారు. పనిగంటలు విపరీతంగా పెరుగుతాయన్నారు. వెంటనే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం 26 వేలు అమలు చేయాలని స్కీం వర్కర్లను పర్మినెంట్ చేయాలని గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ఆశ వివోఏ మధ్యాహ్న భోజనం అంగన్వాడి వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని అసంఘటితరంగా కార్మికులకు కార్మికులకు సంక్షేమ బోర్డు లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలు ఆపకపోతే ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెకు కార్మికులు, ఉద్యోగులు, ప్రజలు, ప్రజాతంత్ర వాదులు, ప్రజా సంఘాలు, మేధావులు అందరూ ఈ సమ్మెకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని అందరూ ఈ సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు చిట్టిమల్ల లింగయ్య, హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు సాయం కృష్ణయ్య, నాగరాజు, యాదయ్య, కావలి వెంకన్న, సాయం నాగేష్, గాలెంక నరేష్, గాలెంక రామ్మూర్తి, సూర లింగస్వామి, జోగు కుమార్, కావలి నాగేంద్ర, పాశం శేఖర్, జానీ, బొమ్మరగోని శ్రీను, కావలి లింగస్వామి, కట్ట గణేష్ పాల్గొన్నారు

# బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు బీ ఫాంలు అందజేత

**చిట్యాల, (వార్తా వేదిక సూర్య):** నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీకి బి ఆర్ ఎస్ సంబంధించిన అభ్యర్థులకు నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య బీ ఫారాలు అందజేయడం జరిగింది. ఒకవట వార్డు అభ్యర్థిగా రుద్రవరం యాదయ్య, రెండవ వార్డు అభ్య ర్థిగా షేక్ షబానా అజీమ్, మూడో వార్డు అభ్యర్థిగా శేపూరి జయమ్మ రవీందర్, నాలుగో వార్డు అభ్యర్థిగా నలావత్ కృష్ణ నాయక్, ఐదో వార్డు అభ్యర్థిగా దయ్యాల సమత శ్రీకాంత్, ఆరో వార్డు అభ్యర్థిగా జడల సంతోషి ఆదిమల్లయ్య, ఏడో వార్డు అభ్యర్థిగా కూరెళ్ల జ్యోతి లింగస్వామి, ఎనిమిదో వార్డు అభ్యర్థిగా కందాటి రమేష్ రెడ్డి, తొమ్మి దో వార్డు అభ్యర్థిగా ఆగు అశోక్, పదో వార్డు అభ్యర్థిగా నిమ్మనగోటి శ్రీనివాసులు, పదకొండో వార్డు అభ్యర్థిగా మారగోని తేజస్విని పన్నెం డో వార్డు అభ్యర్థిగా మెండే సుజాత సైదులు అభ్యర్థిత్వాన్ని ఖరారు చేస్తూ వారికి బీఫాంలను ఆయన అందజేశారు.




# బీజేపీ అభ్యర్థులకు పార్టీ బీఫాంలు అందజేత



**చిట్యాల, వార్త వేదిక సూర్య, ఫిబ్రవరి 3 :** చిట్యాల మున్సిపాలిటీలో బీజేపీ పార్టీ అభ్యర్థులకు పార్టీ బీఫాంలను అందజేసిన భువనవగిరి పార్లమెంట్ కన్వీనర్ చిట్యాల మునిసిపల్ ఎన్నికల ఇంచార్జి బందరపు లింగస్వామి చిట్యాల మునిసిపల్ జరుగుతున్న ఎన్నికల్లో భాగంగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థులకు బి ఫారాలను భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ బంగారం లింగస్వామి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు గుండాల నరేష్ గౌడ్ నియోజకవర్గం ఇంచార్జి నకిరేకంటి మొగులయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మండలంవెంకన్నపాల్గొన్నారుఒకటో వార్డు అభ్యర్థిగా రుద్రవరం లింగస్వామి , రెండవ వార్డు అభ్యర్థిగా గుండాల పవిత్ర మూడో వార్డు అభ్యర్థిగా పాల శ్రీలత నాలుగో వార్డు అభ్యర్థిగా ఉంద్రాతి నాగరాజు, ఐదో వార్డు అభ్యర్థిగా ఈడుదల నర్సమ్మ ఆరో వార్డు అభ్యర్థిగా గంజి గోవర్ధన్, ఏడో వార్డు పాల లక్షమామ్మ ఎనిమిదో వార్డు అభ్యర్థిగా మాస శ్రీనివాస్ గారు తొమ్మిదో వార్డు అభ్యర్థిగా కూరెళ్ల శ్రీనివాస్ గారు, పదకొండో వార్డు అభ్యర్థిగా దుడ్డు భాగ్యమ్మ మరియు సుంచు అశ్విని గారిని అభ్యర్థిత్వాన్ని ఖరారు చేస్తూ వారికి బీఫాంలను ఆయన అందజేశారు... ఈ కార్యక్రమం లో బీజేపీ రాష్ట్ర నాయకులు జిల్లా పట్టణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లకు కనీస వేతనం 26 వేలుఇవ్వాలి

## సీఐటీయూ జిల్లా నాయకుడు జెర్రిపోతుల ధనంజయ



**చండూరు ఫిబ్రవరి 3 వార్తా వేదిక సూర్య :** ఆశా వర్కర్లకు కనీస వేతనం నెలకు 26 వేలు ఇవ్వాలని, ఆశా వర్కర్ల కు లెప్రసీ సర్వే, ఎన్నికల డ్యూటీలు, సబ్ సెంటర్ డ్యూటీలు రద్దుచేసి పని భారం వెంటనే తగ్గించాలనిసిఐటియు జిల్లా నాయకులు జెర్రిపోతుల ధనంజయ అన్నారు.మంగళవారం చండూరు మండల కేంద్రంలో ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మె నోటీసును మండల వైద్యాధికారికి బ్లేస్సి మేడంకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆశా వర్కర్లు ప్రజలకు సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఆయన అన్నారు. ఎన్నికలకు డ్యూటీలు వేయడం, బి ఎల్ ఓ డ్యూటీలు వేయడం వంటి అదనపు పనులతో వేధిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికీ ఆశ వర్కర్ల లెప్రసీ సర్వే బిల్లులు పెండింగ్లో ఉన్నాయని తక్షణమే పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఆయన అన్నారు.కేంద్ర ప్రభుత్వం కార్మికులకు , రైతులకు , వ్యతిరేకంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు . కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్స్ ఝాన్సీ, విజయ కుమారి, తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు నీల జ్యోతి, కట్ట పద్మ, కొంక లక్ష్మి, గంట వరలక్ష్మి, రాణి, మాధవి, సుమలత తదితరులు పాల్గొన్నారు.





# అక్రమ నిర్మాణాలకు అడ్డా..

# తుక్కుగూడ జీహెచ్ఎంసీ

- ఎలాంటి అనుమాతులు లేకుండానే అక్రమ షెడ్ల నిర్మాణాలు
- మున్సిపల్ నుండి జిహెచ్ఎంసి కావడంతో పట్టించుకోని అధికారులు
- టి పి ఓ ను సంప్రదించగా నాకు తెలియదు అంటూ సమాధానం
- జిహెచ్ఎంసి కమిషనర్ సుమన్ రావుకు ఎన్నిసార్లు సంప్రదించిన సమాధానం లేదు
- అక్రమ నిర్మాణాలపై వెంటనే శంషాబాద్ జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ చర్యలు తీసుకోవాలి

**మహేశ్వరం ఫిబ్రవరి 3 (వార్త వేదిక సూర్య):** అక్రమ నిర్మాణాలకు అడ్డాగా తుక్కుగూడ జిహెచ్ఎంసి మారిందని స్థానిక ప్రజలు వాపోతున్నారు. తుక్కుగూడ జిహెచ్ఎంసి పరిధిలో శ్రీశైలం జాతీయ రహదారి ఇమామ్ కూడా లో అక్రమంగా పెద్ద ఎత్తున షెడ్లు నిర్మాణం జరుగుతున్నాయి వాటికి ఎలాంటి అనుమాతులు లేకున్నా ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణం జరుగుతున్నాయి ఇదంతా జరుగుతున్న జిహెచ్ఎంసి అధికారులు పట్టించుకోకపోవడం లేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. తుక్కుగూడ మున్సిపల్ నుండి జిహెచ్ఎంసి కావడంతో తుక్కుగూడ మున్సిపల్ కార్యాలయంలో అధికారులు ఎవరూ లేకపోవడం ఇదే అదునుగా అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి ఇదంతా జరుగుతున్న తరుణంలో అక్రమ నిర్మాణాలకు అనుమాతులు ఉన్నాయని టిపిఓ రఘునాథ్ అడగగా నాకు తెలియదు అంటూ తెలుసుకుంటానని సిబ్బందిని పంపిస్తానుఅంటూ సమాధానం ఇచ్చారు.

జిహెచ్ఎంసి కమిషనర్ సుమన్ రావుకు ఫోన్లో సంప్రదించగా ఫోన్ లిఫ్ట్ చేయ లేదు అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడంతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. ఇష్టానుసారంగా అక్రమ నిర్మా ణాలు జోరుగా కొనసాగిస్తున్నారు. తుక్కుగూడ జిహెచ్ఎంసి లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళ స్పందించి వెంటనే అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# ఇంటింటి ప్రచారంలో 12 వార్డు కౌన్సిలర్ బీజేపీ అభ్యర్థి రాము సాహితి

**సంగారెడ్డి, వార్త వేదిక సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 3 :** సంగారెడ్డి మున్సిపాలిటీలో ఎన్నికల హడావుడి ఊపందుకుంది. మున్సిపాలిటీలోని 12వ వార్డు బిజెపి బలపరిచిన అభ్యర్థి రాము సాహితీ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 12వ వార్డు అభివృద్ధి చేసి చూపిస్తానని ఓటర్లకు వివరించారు. వార్డు అభివృద్ధికి స్వచ్ఛందంగా కృషి చేస్తానని అన్నారు. కాలనీవాసులో తన ప్రచారానికి సహకరిస్తున్నట్లు తెలిపారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి చేయూతనివ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# 13 వార్డులు... బరిలో 40 మంది అభ్యర్థులు

**భూదాన్ పోచంపల్లి ఫిబ్రవరి 3 ( వార్తావేదిక సూర్య) :** మున్సిపాలిటీ పరిధిలోని 13 వార్డుల్లో 40 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. మంగళవారం 19 మంది అభ్యర్థులు నామినేషన్లను ఉపసంహరించుకున్నట్లు మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి తెలిపారు. 1. వార్డ్ గుండ్ల నవనీత ( కాంగ్రెస్), మంజుల శ్రీరామ్ (బిజెపి ), సన్న అనిత ( బి ఆర్ ఎస్), 2వ వార్డ్ కొండమడుగు ఉప్పలయ్య (బిజెపి ), కొండమడుగు ఎల్ల స్వామి ( కాంగ్రెస్), కొండమడుగు రవి ( బి ఆర్ఎస్), 3వ వార్డ్ ఏనుగు జంగారెడ్డి (బి ఆర్ఎస్), రావుల జంగయ్య ( కాంగ్రెస్), 4 వ వార్డ్ చెరుకు వెంకటేష్ ( బిజెపి), నల్ల నాగేశ్వర్ ( కాంగ్రెస్), పెద్దల చక్రపాణి (బి ఆర్ఎస్ ), వడ్డేపల్లి యాదగిరి ( సిపిఎం ), 5 వ వార్డ్ బడుగు శ్రీకాంత్ (బిజెపి ), బాతుక లింగస్వామి ( బి ఆర్ఎస్), బాతుక శంకర్ ( కాంగ్రెస్), 6వ వార్డ్ కర్నాటి వరలక్ష్మి నరసింహ (బి ఆర్ఎస్ ), గంజి జయమ్మ గణేష్ ( కాంగ్రెస్) , దోర్నాల సంగీత (బిజెపి ), కొంక లావణ్య లక్ష్మీనారాయణ ( ఇండిపెండెంట్), 7వ వార్డ్ మంగళపల్లి లావణ్య రమేష్ (కాంగ్రెస్ ), రాపోలు కావ్య వేణు ( బి ఆర్ఎస్), సీత మానస (బిజెపి ), 8వ వార్డ్ దేవరాయకుమార్ ( కాంగ్రెస్), దేవరాయ శివలింగం ( బి ఆర్ఎస్ ), 9వ వార్డ్ జల్దీ అంజమ్మ నరసింహ ( బి ఆర్ఎస్ ), భోగ భానుమతి విష్ణు (కాంగ్రెస్ ), వల్లందాసు మాధవి ( బిజెపి ), జింకల లావణ్య యాదగిరి ( ఇండిపెండెంట్) , 10వ వార్డ్ కొయ్యడ రజిని శ్రీను ( కాంగ్రెస్), చే రాల లహరి కిరణ్ ( బి ఆర్ఎస్) , తంగేళ్ల అండాలు ( బిజెపి ), 11వ వార్డ్ కుడికాల అఖిల బలరాం (బి ఆర్ఎస్ ), కుడికాల రామ్ నరసింహ (కాంగ్రెస్ ), కొంగరి బాల నరసింహ (బిజెపి ), 12వ వార్డ్ గుండు మధు ( బి ఆర్ ఎస్), తడక వెంకటేశ్వర్లు ( కాంగ్రెస్), విడం సాయి కృష్ణ ( బిజెపి ), 13వ వార్డ్ చింతకింది శ్వేత కిరణ్ ( బి ఆర్ ఎస్ ), చెరుకు నికిత (బిజెపి ), సురపల్లి రాధిక రమేష్ ( కాంగ్రెస్) , అభ్యర్థులు బరిలో ఉన్నారు.






# శాశ్వత పరిష్కారం అవసరం

- డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 3 (వార్తా వేదిక సూర్య ):** దేశంలోనే ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థగా గుర్తింపు పొందిన ఉస్మానియా యూనివర్సిటీ ప్రాంగణంలో గత కొన్ని దశాబ్దాలుగా కొనసాగుతున్న తొమ్మిది బస్తీల ప్రజల సమస్యలు మరోసారి చర్చకు వచ్చాయి. సోమవారం గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్‌రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్‌రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మాలుగారంను కలిసి బస్తీ ప్రజలు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని తొమ్మిది బస్తీల్లో నివసిస్తున్న ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా మంచినీటి సరఫరా లోపం, దెబ్బతిన్న రహదారులు, నిరంతర విద్యుత్ అంతరాయాలు, పక్కా గృహాల లేమి వంటి తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటున్నారని వీసీ దృష్టికి తీసుకువచ్చారు. ఇన్నేళ్లుగా కొనసాగుతున్న ఈ బస్తీల సమస్యలు విద్యా వాతావరణానికి, యూనివర్సిటీ అభివృద్ధికి ఆటంకంగా మారుతున్నాయని తెలిపారు. ఈ పరిస్థితులకు తాత్కాలిక చర్యలు కాకుండా శాశ్వత పరిష్కారం అవసరం అని డిప్యూటీ మేయర్ స్పష్టం చేశారు. ఈ తొమ్మిది బస్తీలు కలిపి సుమారు 72 నుంచి 80 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉన్నాయని, దీని వల్ల యూనివర్సిటీ భద్రత, విస్తరణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్యక్రమాలు ప్రభావితమవుతున్నాయని వివరించారు.

ఈ సమస్యకు పర్మనెంట్ సొల్యూషన్‌గా, బస్తీ ప్రజలకు సమీప ప్రాంతంలోనే సుమారు ఐదు ఎకరాల స్థలంలో డబుల్ బెడ్‌రూమ్ పక్కా ఇళ్లను నిర్మించి పునరావాసం కల్పించాలని ప్రతిపాదించారు. ప్రభుత్వం, ఉస్మానియా యూనివర్సిటీ యాజమాన్యం, జిహెచ్ఎంసీ సమన్వయంతో ఈ అంశంపై తక్షణ నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్‌రెడ్డి మాట్లాడుతూ..“ఉస్మానియా యూనివర్సిటీ హైదరాబాద్ నగరానికి గర్వకారణం. ఇక్కడి అభివృద్ధికి అడ్డంకిగా మారిన సమస్యలను రాజకీయాలకు అతీతంగా, మానవతా దృక్పథంతో పరిష్కరించాలి. బస్తీ ప్రజలకు న్యాయం జరిగేలా, యూనివర్సిటీ భవిష్యత్ అవసరాలు దృష్టిలో ఉంచుకుని శాశ్వత నిర్ణయం తీసుకోవాలి” అని అన్నారు. వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మాలుగారం ఈ ప్రతిపాదనలను సానుకూలంగా స్వీకరిస్తూ, సంబంధిత ప్రభుత్వ శాఖలతో సంప్రదించి పూర్తి నివేదిక రూపొందించి రాష్ట్ర ప్రభుత్వానికి పంపుతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ భేటీతో ఉస్మానియా యూనివర్సిటీలోని తొమ్మిది బస్తీల సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా కీలక అడుగు పడిందని బస్తీ వాసులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఇంటింటికి కాంగ్రెస్ ప్రచారం

**మోత్కూరు ఫిబ్రవరి 3 (వార్త వేదిక సూర్య ):** మోత్కూరు మున్సిపాలిటీలో సి. పి.ఐ. బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థి. పల్లెర్ల వెంకన్న గుప్తా స్థానిక ఆంజనేయ స్వామి ఆలయం నుండి , మున్సిపల్,, పాత పోస్ట్ కార్యాలయం మీదుగా శ్రీకాంతాచారి చౌరస్తా వద్ద వరకు మంగళ వారం నాడు ఇంటింటికి ప్రచారాన్ని ముమ్మరంగా చేశారు. ఈ సందర్భంగా అభ్యర్థి వెంకన్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను వార్డు ప్రజలందరికీ అందేలా నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు గనగాని అనిల్, బోయిని యాకయ్య, కప్ప యాకేష్, ఇక్కిరి నాగరాజు, పెండ్యాల మధు, సోమిరెడ్డి సిపిఐ నాయకులు పోచం కన్నయ్య, పెండెం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ నమ్మించి మోసం చేసింది..

- మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అల్లం శ్రీనివాస్ రెడ్డి
- సబితా రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరిక..



**మొయినాబాద్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 3 (వార్తా వేదిక సూర్య )** కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన వారిని మర్చిపోయి టికెట్లను కొత్త వచ్చిన వారికి ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అల్లం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు ఈ సందర్భంగా మంగళవారము ఆయనకు మున్సిపల్ పరిధిలో అజీజ్ నగర్ లో టిక్కెట్లు ఆశించి భంగపడి టికెట్ రాకపోవడంతో ఆయన మాజీమంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి వీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో నాయకులకు గుర్తింపు లేదని తెలిపారు ప్రజలకు అభివృద్ధి ఎక్కడ చేస్తారని అన్నారు టిఆర్ఎస్ ప్రభుత్వం ద్వారా ప్రజల సమస్యలను తీర్చడంలో కేసీఆర్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని పేర్కొన్నారు చేవెళ్ల నియోజకవర్గం లోని మూడు మున్సిపాలిటీలలో టిఆర్ఎస్ పార్టీ జండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు ప్రజలు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను గుర్తించి టిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థులను గెలిపించాలని ఆమె పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకటరెడ్డి కొంపల్లి అనంతరెడ్డి నరోత్తం రెడ్డి కొత్త మాణిక్ రెడ్డి మదికొండ రవి యాదవ్ కొత్త నరసింహారెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎన్నికల ప్రవర్తన నియమాలపై నేడు సమావేశం



**మోత్కూరు ఫిబ్రవరి 03 (వార్తా వేదిక సూర్య):** మోత్కూరు పురపాలక సంఘ పరిధిలో రెండవ సాధారణ ఎన్నికల్లో భాగంగా మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయనున్న అభ్యర్థులకు ఎన్నికల వ్యయం, ఖాతా రిజిస్టర్ నిర్వహణ, ఆదర్శ ఎన్నికల ప్రవర్తన నియమాలపై ఈ నెల 4 మధ్యాహ్నం 12 గంటలకు అవగాహన సమావేశం ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమీషనర్ సతీష్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి అభ్యర్థులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

## మున్సిపల్ ఎన్నికల బరిలో 49 మంది

**మోత్కూరు ఫిబ్రవరి 03 ( వార్తా వేదిక సూర్య ):** మోత్కూరు పురపాలక సంఘం పరిధిలో రెండవ సాధారణ ఎన్నికల్లో భాగంగా 12 వార్డులకు 107 నామినేషన్ దాఖలాలు చేయగా, ఈ నెల 02 నాటికి 80 మంది అభ్యర్థులు ఉన్నారు. వారిలో మంగళవారం నాడు 31 మంది నామినేషన్లను అభ్యర్థులు ఉపసంహరణ చేసుకున్నారని, 49 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారని మున్సిపల్ కమీషనర్ కే సతీష్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## నాడు జర్నలిస్ట్ గా..... నేడు ప్రజా సేవకై అడుగులు వేస్తూ..

### 1వ,వార్డు బి.ఆర్.ఎస్ అభ్యర్థిగా నరేష్



**మోత్కూరు; ఫిబ్రవరి 3 (వార్త వేదిక సూర్య. ) :** మోత్కూరు మున్సిపాలిటీ చెందిన చోల్లేటి నరేష్ బారాస కౌన్సిలర్ అభ్యర్థిగా ముందుకు వస్తున్నాడు. గత116ఏళ్ల క్రితం హైదారాబాద్ లో టీ, న్యూస్, రాజ్ న్యూస్, జర్నలిస్ట్ గా కొంతకాలంగా పనిచేసి 12 ఏళ్లుగా స్థానికంగా ఉంటూ ప్రజా సమస్యలే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు విధ్యవంతుడుగా మీ ముందుకు వస్తున్నా .వార్డు .ప్రజలు ఆదరించాలంటూనే..... గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హాయంలో జరిగిన అభివృద్ధికి నేడు ప్రారంభోత్సవాలు జరుగుతున్నాయి. బి.ఆర్.ఎస్. అభివృద్ధి చూసి యువకుడైన తనను 1వార్డు ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే వార్డులో ఉన్న సమస్యలన్నింటికీ పరిష్కారం చేస్తానని 1వార్డు ఓటరు మహాశయులను నరేష్ అభ్యర్థిస్తున్నారు.

## ఆపత్కాలంలో డయల్ 100కి కాల్ చేయాలి

### విద్యార్థులకు సైబర్ నేరాల పై అవగాహన కల్పించిన సీఐ సీతారాం

**మహేశ్వరం, (వార్త వేదిక సూర్య) :** విజిబుల్ అండ్ కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా కే. సీతారాం , ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, కొత్తగూడ గ్రామ పరిధిలోని గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డయల్–112 వినియోగం, సైబర్ నేరాలు, పోక్సో చట్టం, యాంటీ ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, మహిళలకు సంబంధించిన నేరాలు వంటి ముఖ్యమైన అంశాలపై విద్యార్థినులకు విస్తృత అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఆపత్కాల పరిస్థితుల్లో డయల్–100 /112 కి ఎలా సమాచారం ఇవ్వాలి, సైబర్ నేరాల నుంచి ఎలా జాగ్రత్తలు తీసుకోవాలి, పోక్సో చట్టం ద్వారా చిన్నారులకు లభించే రక్షణ, ర్యాగింగ్ మరియు ఈవ్ టీజింగ్ వంటి ఘటనలు జరిగినపుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాల్సిన అవసరం గురించి వివరించారు.



అదేవిధంగా, మహిళల భద్రతకు పోలీసులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని, ఎలాంటి సమస్య ఎదురైనా భయపడకుండా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని విద్యార్థినులకు సూచించారు.డ్రగ్స్ గాంజా వాటిపై కూడా అవగాహన కల్పించడం జరిగింది ఇలాంటి చెడు అలవాట్లకు వెళ్లకూడదని విద్యార్థులకు చెప్పడం జరిగిందిఈ అవగాహన కార్యక్రమంలో K.సీతారాం ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కందుకూరు పిఎస్,వి. రాజు హెడ్ కానిస్టేబుల్,మహేష్, హేమంత్ సాయి కానిస్టేబుల్, కాలేజీ ప్రిన్సిపల్ మంగరాజు, సిబ్బంది విద్యార్థులు సుమారు 100 మంది పాల్గొన్నారు.

## ఘనంగా వైష్ణవి జన్మదిన వేడుకలు

**మహేశ్వరం వార్తావేదిక సూర్య:** మహేశ్వరం మండల కేంద్రంలోని నాయి బ్రాహ్మణ సేవా సంఘం మండల్ అధ్యక్షుడు దుసకటి ప్రభాకర్ కూతురు దూసకంటి వైష్ణవి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.



## ఆర్ ఏం 9 న్యూస్ క్యాలెండర్ ను ఆవిష్కరణ

**యాదాద్రి భువనగిరి / వార్త వేధిక సూర్య:** ఆర్ ఏం 9 న్యూస్ , బహుజన 99 టివి 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను సిపిఐ మోటకొండూరు మండల కాటేపల్లి గ్రామ సర్పంచ్ పచ్చిమట్ల జయమ్మ మధార్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీడియా సంస్థలు ప్రజల వైపు ఉండాలని వారి సమస్యలను ప్రభుత్వాలకు తెలియజేయడంలో కీలకపాత్ర పోషించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఏం 9 న్యూస్ ప్రతినిధి గుర్రాల నాగరాజు, కాంగ్రెస్ యూత్ మండల ఉప అద్యక్షుడు శివరాత్రి మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల నియమావళిని కఠినంగా అమలు చేస్తాం

### ఎస్పీ స్నేహ మెహ్రా



**వికారాబాద్, ఫిబ్రవరి 3 వార్త వేధిక సూర్య:** ఎన్నికల నియమావళిని కఠినంగా అమలు చేస్తామని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా తెలిపారు. జిల్లా కేంద్రం లోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో.. మున్సిప ల్ ఎన్నికల నిర్వహణ దృష్ట్యా తెలంగా ణ రాష్ట్ర డీజీపీ ఆధ్వర్యంలో మంగళవారం ఆన్‌లైన్ విధానంలో ఏర్పాటు చేసిన ఒరియెంటేషన్, ట్రైనింగ్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ స్నేహామెహ్రా పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్నికల సమయంలో తీసుకోవాల్సిన భద్రతా చర్యలు, శాంతిభద్రతల పరిరక్షణ, చట్ట అమలు అంశాలపై చర్చిం చారు. ఈ కార్యక్రమం అనంతరం జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ, జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాం తంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని తెలిపారు. ఎన్నికల నియమావళిని కఠినంగా అమలు చేస్తూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం లేకుండా అన్ని ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

ఎన్నికల సమయంలో సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు పోలీస్ బందోబ స్తు ఏర్పాటు చేయడం, ఫ్లాగ్ మార్చ్‌లు నిర్వహించడం, గస్తీ చర్యలను మరింత పెంచుతామని తెలిపారు. అసాంఘిక శక్తులు, చట్టవ్యతిరేక కార్యకలాపాలపై కఠిన నిఘా ఉంచి, ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసే ప్రయత్నాలను సహించబోమని హెచ్చరించారు. అదేవిధంగా, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, మద్యం, నగదు, బహుమతుల పంపిణీపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలు కూడా పోలీస్ శాఖ కు సహకరించి, ఎలాంటి అనుమానాస్పద విషయాలు కనిపించినా వెంటనే సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ కోరారు. కార్యక్రమం లో జిల్లా లోని పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివ కుమార్ జన్మదిన వేడుకలు

మహేశ్వరం వార్త వేదిక సూర్య మహేశ్వరం మండల కేంద్రంలో స్కూల్ బస్సు డ్రైవర్ శివకుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో తోటి డ్రైవర్లు ప్రభాకర్, చంద్రశేఖర్, శ్రీనివాస్, రాఘవేందర్, నరసింహ, శేఖర్, యాదగిరి, పాల్గొన్నారు,



## ట్రాన్స్‌జెండర్స్‌లకు ఆర్థిక పునరావాస పథకానికి దరఖాస్తుల ఆహ్వానం



**వికారాబాద్, ఫిబ్రవరి 3 వార్త వేధిక సూర్య:** తెలంగాణ ప్రభుత్వం మహిళ, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లాలోని ట్రాన్స్‌జెండర్ వ్యక్తులకు ఆర్థిక పునరావాస పథకం కింద ఒక్కో యూనిట్కు రూ.75,000 చొప్పున 100 శాతం సబ్సిడీపై మంజూరు చేయనున్నట్లు జిల్లా సంక్షేమ అధికారిణి బి కృష్ణవేణి తెలిపారు. ఈ పథకం కింద జిల్లాకు 2 రెండు యూనిట్స్ కేటాయించగా, అర్హులైన ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థుల అవసరమైన ధ్రువ పత్రాలతో కలెక్టరేట్‌లోని మహిళలు, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల, ట్రాన్స్‌జెండర్స్ శాఖ జిల్లాసంక్షేమ అధికారి కార్యాలయం రూమ్ నెం.ఎస్9 అండ్ ఎస్10 నందు దరఖాస్తు పారం తీసుకొని, దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ పథకానికి 18 నుంచి 55 సంవత్సరాల మధ్య వయస్సు, గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షలు మించ కూడదని తెలిపారు. గత ఐదు సంవత్సరాలలో ఎటువంటి ప్రభుత్వ సబ్సిడీలు పొందని వారు మాత్రమే అర్హులని స్పష్టం చేశారు. సంబంధిత రంగంలో అనుభవం లేదా శిక్షణ పొందిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు.

## ప్రజలకు భరోసా కల్పించడానికే ఫ్లాగ్ మార్చ్

- డీఎస్పీ శ్రీనివాస్
- స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి
- సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

**వికారాబాద్, ఫిబ్రవరి 3 వార్త వేధిక సూర్య :** జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదేశాల మేరకు మునిసిపల్ ఎన్నికల నిర్వహణను దృష్టిలో ఉంచుకొని పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలో డీఎస్పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. కార్యక్రమం ద్వారా ఎన్నికల సమయంలో శాంతిభద్రతలు కట్టుదిట్టంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ పూర్తిగా సిద్ధంగా ఉందని ప్రజలకు భరోసా కల్పించడానికే ఫ్లాగ్ మార్చ్ ముఖ్యోద్దేశమని డీఎస్పీ తెలిపారు.

ఈ ఫ్లాగ్ మార్చ్‌లో పరిగి డీఎస్పీ శ్రీనివాస్‌తో పాటు పరిగి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని, పరిగి పట్టణంతో పాటు సున్నిత ప్రాంతాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్నికల కోడ్‌ను కచ్చితంగా పాటించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా ప్రజలు ఎవరూ భయాందోళనలకు లోనుకాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల సమయంలో అసాంఘిక చర్యలు, మద్యం అక్రమ రవాణా, నగదు పంపిణీ వంటి వాటిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పరిగి, కుల్కచెర్ల, దోమ పోలీస్ స్టేషన్‌లకు చెందిన ఎస్.ఐలు, పరిగి సబ్ డివిజన్ పోలీస్ సిబ్బంది, ఏఆర్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మల్లన్న జాతర

**కుత్బుల్లాపూర్,ఫిబ్రవరి 3 వార్త వేధిక సూర్య :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ సర్కిల్ భౌరంపేట్‌లో ఘనంగా జరుగుతున్న మల్లన్న జాతరలో రెండవ రోజు మంగళవారం బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామీణ సంప్రదాయాలు, జాతరలు ప్రజలను ఏకతాటిపై నిలిపే శక్తిగా పనిచేస్తాయని పేర్కొన్నారు. మల్లన్న స్వామి కృపతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో భౌరంపేట్ మాజీ కౌన్సిలర్లు నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి బిఅర్ఎస్ సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, మురళి యాదవ్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భౌరంపేట్ పీఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్‌రెడ్డి, భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎస్వీ. సురేందర్ రెడ్డి, పోలీస్ గోవింద్‌రెడ్డి, ధర్మారెడ్డి, మురళీ యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడు పద్మారెడ్డి, ఉపాధ్యక్షులు నాచారం సురేష్ యాదవ్, చింత మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ

## జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్

**నల్లగొండ , ఫిబ్రవరి 3 (వార్తా వేదిక సూర్య ):** మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సిబ్బంది కేటాయింపులో భాగంగా రెండవ రాండమైజేషన్ ప్రక్రియను మంగళవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో మున్సిపల్ జిల్లా ఎన్నికల పరిశీలకులు జి. రమేష్ సమక్షంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లాలోని నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ,నందికొండ, చండూర్, చిట్యాల, దేవరకొండ, హాలియా, మిర్యాలగూడ మున్సిపాలిటీల పరిధిలోని అన్ని పోలింగ్ స్టేషన్లకు అవసరమైన పోలింగ్ సిబ్బందిని కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. అన్ని మున్సిపాలిటీ లలో మొత్తం 162 వార్డులు, 475 పోలింగ్ స్టేషన్లు ఉండగా, 20 శాతం రిజర్వుతో కలిపి ప్రతి పోలింగ్ కేంద్రానికి ఒక పి ఓ, ఒక ఏ పి ఓ,ఇతర పి ఓ ల చొప్పున మొత్తం 1713 మంది పోలింగ్ సిబ్బందిని రెండవ రాండమైజేషన్ ద్వారా కేటాయించినట్లు తెలిపారు. పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు రాండమైజేషన్ విధానం అత్యంత కీలకమన్నారు. ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమానికి రెవెన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి హాజరయ్యారు.




# బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలి

- నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి
- పట్టణంలో బీఆర్ఎస్ గెలుపునకు అవకాశం
- శాసనమండలి సభ్యుడు మంకెన కోటి రెడ్డి
- నల్లగొండ నగర పాలక సంస్థ కార్పొరేటర్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు బీఫాంలు అందజేత



**నల్లగొండ , ఫిబ్రవరి 3 (వార్తా వేదిక సూర్య )** నల్లగొండ లోని కేబిఆర్ క్యాంపు కార్యాలయంలో నల్లగొండ నగర పాలక సంస్థ కార్పోరేటర్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు. శాసన మండలి సభ్యులు మంకెన కోటి రెడ్డి, నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి లు బీఫాంలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మొత్తం 48 డివిజన్లకు గాను ఒక డివిజన్ సిపిఎం పార్టీకి పోను మిగతా 47 డివిజన్ లలో యువకులకు కొత్తవారికి పార్టీ పట్ల నిబద్ధతతో ఉన్న వారికి అధిక ప్రాధాన్యమివ్వడం జరిగిందని ఈ అవకాశాన్ని వినియోగించుకొని అభ్యర్థులందరూ ప్రజలతో మమేకమై ఎన్నికల ప్రచారం నిర్వహించాలని కోరారు.

నల్లగొండ నగరంలో బిఆర్ఎస్ పార్టీ గెలుపుకు మంచి అవకాశం ఉందని, నల్లగొండకు గత బిఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి ఇంటింటి కి తిరిగి ఓటు అభ్యర్థించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్పోరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చకిలం అనిల్ కుమార్, నల్లగొండ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చీరా పంకజ్ యాదవ్, మాజీ ఆర్ వో మాలే శరణ్య రెడ్డి, అభిమన్యు శ్రీనివాస్ పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, సింగం రామ్మోహన్,లతో పాటు పలువురు నాయ కులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# దండంపల్లి సుజాత సత్తయ్యను గెలిపించండి

## సీపీఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య

**నల్లగొండ , ఫిబ్రవరి 3 (వార్తా వేదిక సూర్య )** 11 వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి దండంపల్లి సుజాత సత్తయ్య కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. మంగళవారం 11 వ డివిజన్ అర్బన్ కాలనీ లో సుజాత -సత్తయ్య లకు మద్దతుగా భారీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. నల్గొండ పట్టణ అభివృద్ధికి ఆటంకంగా 565 జాతీయ రహదారి బైపాస్ రోడ్డు నిర్మాణం పట్టణ నడిమధ్య నుండి రావడం మధ్యతరగతి ప్రజలు తమ పిల్లల కోసం కొనుగోలు చేసుకున్న ప్లాట్లు పోవడం ద్వారా చాలా ఇబ్బందులకు గురి అయ్యారని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను కాంగ్రెస్ అధికారులకు వచ్చి రెండు సంవత్సరాలు దాటిన పంపిణీ చేయకుండా లబ్ధిదారులను మానసికవేదనకు గురి చేశారని ఆరోపించారు. మాజీ కౌన్సిలర్ గా డివిజన్ పై అవగాహన కలిగిన సుజాత సత్తయ్య కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ 11వ డివిజన్ కార్పొరేటర్ ఎన్నికల నేపథ్యంలో శ్రీమతి దండంపల్లి సుజాత సత్తయ్య కారు గుర్తుకు మద్దతుగా ప్రచారం ఊపందుకుంది. సమయం, సేవాభావంతో ప్రజల మధ్య ఉంటూ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఆమెకు స్థానికులు విశేషంగా మద్దతు తెలుపుతున్నారు. డివిజన్ అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజల ఆశీర్వాదాలతో ముందుకు సాగుతున్నామని అభ్యర్థి దండంపల్లి సుజాత సత్తయ్య పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను ఆమె విజ్ఞప్తి చేశారు.ఈ ప్రచార కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, సిపిఎం పట్టణ కమిటీ సభ్యురాలు దండెంపల్లి సరోజ ,శాఖ కార్యదర్శి పనస చంద్రయ్య, పల్లె నగేష్ పగిళ్ల వెంకన్న పజూరి పరమేష్ ఇంద్రయ్య జగన్ దండంపల్లి మారయ్య తదితరులు పాల్గొన్నారు.





# మోటార్ సైకిళ్ల దొంగల ముఠా అరెస్టు

**నల్లగొండ , ఫిబ్రవరి 3 (వార్తా వేదిక సూర్య ):** నల్లగొండ జిల్లా కేతేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వరుస మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను కేతేపల్లి పోలీసులు విజయవంతంగా అరెస్టు చేసి, వారి వద్ద నుంచి సుమారు రూ.7,00,000/- విలువైన 8 మోటార్ సైకిళ్లు మరియు 4 స్మార్ట్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను అడిషనల్ ఎస్పీ రమేష్ మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో వెల్లడించారు. గత సంవత్సరం డిసెంబర్ 30 న రాత్రి, కడప జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రనికి చెందిన పల్లెం నరసయ్య తన యమహా ఆర్ వన్ ఫైవ్ మోటార్ సైకిల్ పై హైదరాబాద్ నుండి విజయవాడ వెళ్తూ, కేతేపల్లి గ్రామం లోని సాయి కృష్ణ హోటల్ వద్ద రాత్రి సమయంలో నిద్ర రావడంతో హోటల్ ఆవరణలో బైక్ పార్క్ చేసి నిద్రించగా, మరుసటి రోజు తెల్లవారు జామున లేచి చూడగా బైక్ కనిపించకపోవడంతో కేతేపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ దర్యాప్తులో భాగంగా, మంగళవారం తెల్లవారు జామున కొర్లపహాడ్ ఎక్స్ రోడ్ వద్ద విజయవాడ వైపు వెళ్లే వాహనాలను కేతేపల్లి ఎస్.ఐ, సిబ్బంది తనిఖీ చేస్తుండగా, రెండు మోటార్ సైకిళ్ల పై నలుగురు వ్యక్తులు విజయవాడ వైపు వస్తూ పోలీసులను గమనించి పారిపోవడానికి ప్రయత్నించగా, అప్రమత్తమైన పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో ఇద్దరు బాల నేరస్తులు నల్లగొండలోని ప్రతీక్ రెడ్డి మెమోరియల్ జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతున్నారని, జల్సాలకు అలవాటు పడి సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడినట్లు ఒప్పుకున్నారు. ఇక A-1 పగిళ్ల శివ కుమార్ గతంలో జీడి మెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఒక హత్య కేసులో చర్లపల్లి జైలుకు వెళ్లగా, అక్కడ పరిచయమైన A-2 అలుగల వంశీ కృష్ణ తో కలిసి, కేతేపల్లి, నార్కట్‌పల్లి, సూర్యాపేట, కోదాడ, చౌటుప్పల్ హైదరాబాద్ లోని పెట్‌బషీర్‌బాగ్ పోలీస్ స్టేషన్ పరిధిలో మొత్తం 8 మోటార్ సైకిల్ దొంగతనాలు చేసినట్లు ఒప్పుకోగా స్వాధీనం చేసుకుని మంగళవారం రిమండుకి తరలించారు. ఈ మోటార్ సైకిల్ దొంగతనాల కేసు ను డి.ఎస్.పి నల్లగొండ పర్యవేక్షణలో విజయవంతంగా ఛేదించిన సి.ఐ శాలిగౌరారం కొండల్ రెడ్డి,CCS సి.ఐ జితేందర్ రెడ్డి,ఎస్. ఐ విజయ్ కుమార్,కేతేపల్లి ఎస్.ఐ సతీష్, హెడ్ కానిస్టేబుల్ విష్ణు వర్ధనగిరి, వాహీద్, పుష్ప గిరి మరియు సిబ్బందినిఅదనపు ఎస్.పి నల్లగొండ ప్రత్యేకంగా అభినందించారు.



# బంజారా సేన మండల నూతన కమిటీ ఎన్నిక

**గట్టుప్పల.ఫిబ్రవరి 3.వార్త వేదిక సూర్య :**గట్టుపల్ మండల కేంద్రంలో బంజార సేన రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణ్ నాయక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మెగా నందా నాయక్ ఆధ్వర్యంలో నూతనంగా కమిటీ నియమించారు. బంజారా సేన గట్టుపల్ మండల అధ్యక్షుడిగా ఆంబోతు ధరమ్ సింగ్ నాయక్ ఉప అధ్యక్షుడిగా బాణావత్ సుధాకర్ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఎన్నికైన వారు మాట్లాడుతూ మా ఎన్నికలకు సహకరించిన రాష్ట్ర నాయకులకు జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ బంజారా హక్కు సాధనకై నిరంతరం కృషి చేస్తామని బంజారా సేన సంఘానికి బలోపేతం చేస్తామని బంజారా సమస్యలకు మా దృష్టికి వచ్చిన పరిష్కరిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు అంతంపేట తండ యువకులు ఆంబోతు రాజేష్ ,అనిల్ ,మధు, శ్రీకాంత్, పాండు, రమేష్ ,రవి, పాల్గొన్నారు



# గంజాయి స్మగ్లర్లను కఠినంగా శిక్షించాలి

## డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్

**నల్లగొండ , ఫిబ్రవరి 3 (వార్తా వేదిక సూర్య) :** గంజాయి స్మగ్లర్ల దాష్టికానికి అసువులు బాసిన నిజామాబాద్ ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య మృతికి కారణమైన గంజాయి స్మగ్లర్లను కఠినంగా శిక్షించాలని, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్లకార్డులతో సుభాష్ చంద్ర బోస్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ మాట్లా డుతూ.. జనవరి 23 న గంజాయి సరఫరా చేస్తున్నారన్న సమాచారం మేరకు నిజామాబాద్ శివారులోని మాధవ నగర్ వద్ద ఎక్సైజ్ పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ క్రమంలో ఎక్సైజ్ పోలీసులను చూసిన గంజాయి స్మగ్లింగ్ ముఠా సభ్యులు పారిపోయేందుకు ప్రయత్నించగా దీంతో ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య వారిని పట్టుకునే ప్రయ త్నంలో గంజాయి ముఠా సభ్యులు తమ కారుతో ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యను ఢీకొ ట్టడం తో ఆమె తీవ్రంగా గాయపడ్డారని ఎనిమిది రోజులపాటు సౌమ్య ఆసుపత్రి లో మృత్యువుతో పోరాడి విధి నిర్వహణలో అసాధారణ తెగువ ప్రదర్శించి అసువులు బాసిన ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని అన్నారు. పోలీసులకే రక్షణ లేనప్పుడు సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని అధికారులను ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో గంజాయి డ్రగ్స్ విచ్చలవిడిగా సిటీ నుండి గ్రామాల వరకు గంజాయి డ్రగ్స్ విస్తరించిందని రాష్ట్ర ప్రభుత్వం పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు నిఘా పెట్టాలని ఆయన అన్నారు. రెండు నెలల క్రితం చర్లపల్లి లో కెమికల్ కంపెనీ పేరుతో డ్రగ్స్ ను తయారు చేస్తూ విదేశాలకు పంపిస్తున్న పరిస్థితి ఉందని ఆయన గుర్తు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ గంజాయి పై స్పెషల్ వింగ్లను ఏర్పాటు చేసి ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాలి వెంటనే కానిస్టేబుల్ సౌమ్య మృతికి కారణమైన గంజాయి స్మగ్లర్లను కఠినంగా శిక్షించాలి. ఈ కార్యక్రమంలో డి వై ఎఫ్ ఐ నాయకులు మాదాసు రావణ్, గద్దపాటి రఘువరన్, నాగయ్య, అశోక్, శివ,అదిల్, తరుణ్, కార్తీక్, వేణు, నవీన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ ఎస్ పార్టీలో చేరిన ఎండీ లతీఫ్

## గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

**దేవరకొండ ఫిబ్రవరి 3 ( వార్త వేదిక సూర్య):** దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డుకు చెందిన యండి లతీఫ్ బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి పాల్వాయి స్రవంతి, కేతావత్ బిల్యా నాయక్,నేనావత్ కిషన్ నాయక్, ఖాదర్ బాబా తదితరులు పాల్గొన్నారు



# మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం



**రామన్నపేట:ఫిబ్రవరి 3:** అకాల మరణం చెం దిన శివగల్ల నర్సమ్మ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఇంద్రపాలానగరం సర్పంచ్ గర్దాస్ విక్రమ్, మరియు సింగణబోయిన గణేష్ యాదవ్. అదే విధంగా వారి కుటుంబానికి 5000/-రూపాయల ఆర్థికసహాయం అందచేశారు.ఈ కార్యక్రమం లోఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి,వార్డ్ మెంబెర్ లు పుట్టల లక్ష్మమ్మ ముత్యాలు,మాజీ సర్పంచ్ కాటపల్లి యాదయ్య, పాల్గొన్నారు.

# సర్పంచ్ ను సన్మానించిన రజక సంఘం నాయకులు

**రామన్నపేట: ఫిబ్రవరి 3 వార్త వేదిక సూర్య :** మండలం బోగారం గ్రామానికి చెందిన రజక సంఘం నాయకులు సర్పంచ్ కునూరు సాయికుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు, ఈ సందర్భంగా రజకుల పలు సమస్యలపై చర్చించడం జరిగింది, ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు, సంఘం నాయకులు బొడ్డుపల్లి శ్రీపతి, బొడ్డుపల్లి స్వామి, బొడ్డుపల్లి వెంకటేశం, బొడ్డుపల్లి ఊశయ్య,బొడ్డుపల్లి వినోద్ కుమార్, బొడ్డుపల్లి లక్ష్మణ్, బొడ్డుపల్లి మల్లేశం,ఆవనగంటి ధనుంజయ, బొడ్డుపల్లి ఆంజనేయులు, బొడ్డుపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.



# రేణుక ఎల్లమ్మకు సర్పంచ్ ధనలక్ష్మి గౌడ్ పూజలు

**ఆత్మకూరు (ఎం), ఫిబ్రవరి 3 వార్త వేదిక సూర్య :** యాదాద్రి భువనగిరి జిల్లాఆత్మకూరు (ఎం) మండలంగ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో మంగళవారం పర్వదినాన్ని పురస్కరించుకొని మహిళలు పెద్ద ఎత్తున అమ్మవారికి సాకలు పోసి,ధూపాధిప నైవేద్యాలు సమర్పించి, పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్,మహిళల భక్తులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# 18 శాతం సుంకాల వెనుక ఉన్న దౌత్యపరమైన లోతులివే!

**న్యూఢిల్లీ :** అంతర్జాతీయ రాజకీయ యవనికపై ఒక వెలుగు వెలిగే ఒప్పందం వెనుక ఎప్పుడూ తెరవెనుక లోతైన మంతనాలు, క్లిష్టమైన వ్యూహాత్మక ఒత్తిళ్లు ఉంటాయి. ఫిబ్రవరి 2, 2026న ప్రధాని మోదీ మరియు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య జరిగిన ఫోన్ కాల్, కేవలం ఒక పలకరింపు మాత్రమే కాదు.. అది భారత్–అమెరికా వాణిజ్య సంబంధాలను సమూలంగా ప్రక్షాళన చేసే ఒక సరికొత్త అధ్యాయానికి నాంది. 50 శాతం ఉన్న సుంకాలను ఏకంగా 18 శాతానికి తగ్గించడం అనేది కేవలం ఇద్దరు నేతల మధ్య ఉన్న స్నేహం వల్ల సాధ్యపడింది కాదు; దాని వెనుక ఇరు దేశాల దౌత్యవేత్తలు జరిపిన కఠినమైన చర్చలు, ప్రయోజనాల బేరీజులు మరియు నెలల తరబడి సాగిన మేధోమథనం ఉంది. ఈ డీల్‌ను కుదిర్చిన 'కీలక పాత్రధారులు' ఎవరు? ట్రంప్, మోదీ ఈ ఒప్పందానికి ముఖచిత్రాలు అయితే, దీనిని కార్యరూపంలోకి తెచ్చిన అసలు వ్యక్తులు తెరవెనుక ఉన్నారు.

భారత ప్రతినిధి బృందం: వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ పర్యవేక్షణలో, ప్రత్యేక కార్యదర్శి మరియు చీఫ్ నెగోషియేటర్ రాజేష్ అగర్వాల్ ఈ చర్చల్లో కీలక పాత్ర పోషించారు. దాదాపు ఏడాది కాలంగా అమెరికా వాణిజ్య ప్రతినిధులతో ఆయన నిరంతరం సంప్రదింపులు జరిపారు.

**అమెరికా బృందం:** అమెరికా వైపు నుంచి వాణిజ్య కార్యదర్శి హోవార్డ్ లుట్నిక్ మరియు యూఎస్ ట్రేడ్ రిప్రజెంటేటివ్ జేమిసన్ గ్రీర్ ప్రధాన పాత్రధారులు. అలాగే, భారత రాయబారి వినయ్ మోహన్ క్వాత్రా, యూఎస్ రాయబారి సెర్గియో గోర్ ఈ డీల్ కుదర్చడంలో సమన్వయకర్తలుగా వ్యవహరించారు.




## యుఎస్ సుంకాల తగ్గింపును ఆహ్వానించిన
# జమ్ముకాశ్మీర్ ముఖ్యమంత్రి




**శ్రీనగర్ :** రష్యా నుంచి ముడి చమురు కొనుగోలును నిలిపివేస్తే బదులుగా భారతీయ వస్తువులపై సుంకాలను 18శాతానికి తగ్గించాలన్న అమెరికా నిర్ణయాన్ని జమ్ము, కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆహ్వానించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రష్యా చమురు కొనుగోలుకు 25 శాతం జరిమానాతో సహా 50 శాతం లెవీ విధించడం వల్ల భారతదేశం, భారత వ్యాపారాలు దెబ్బతింటున్నాయని, వ్యాపార నష్టాలకు భయపడుతున్న ఎగుమతిదారులకు ఆ దేశానికి ఎగుమతులు పెరగడంతో ప్రయోజనం చేకూరుతుందని అబ్దుల్లా అన్నారు. అసెంబ్లీ భవనం వెలుపల విలేకరులతో మాట్లాడుతూ, సుంకం విధించడం వెనుక కారణం స్పష్టంగా ఉందని అబ్దుల్లా అన్నారు. భారతదేశం రష్యా నుండి చమురు కొనుగోళ్లపై అమెరికా అధ్యక్షుడు అసంతృప్తిగా ఉన్నారు అని ఆయన అన్నారు. అయితే ఇతర ప్రతిపక్ష నాయకుల మాదిరిగానే తాను కూడా ప్రకటన విధానాన్ని ప్రశ్నించానని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో ఫోన్ సంభాషణ తర్వాత ట్రూత్ సోషల్‌లో ట్రంప్ మొదట ఈ ఒప్పందాన్ని ధృవీకరించారు. ఆ తర్వాత ప్రధాని ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

ఇంధన దాహంతో ఉన్న దేశానికి కేంద్రం ప్రత్యామ్నాయ చమురు వనరులను తెచ్చేందుకు విధానాన్ని రూపొందించిందా, అది డీజిల్, పెట్రోల్ సహా ఇతర ఇంధనాల ధరల పెరుగుదలకు దారితీస్తుందా అని ఆయన ప్రశ్నించారు. భారతదేశం అమెరికా నుంచి, బహుశా వెనిజులా నుంచి చమురు కొనుగోలు చేయడానికి కట్టుబడి ఉందని ట్రంప్ అన్నారు. అయితే, భారతదేశం ఆంక్షలు లేని దేశాల నుండి ముడి చమురును కొనుగోలు చేస్తూనే ఉంటుందని, ఆంక్షల కారణంగా వెనిజులా నుండి చమురు ఇప్పటి వరకూ కొనుగోలు చేయలేదని అధికారవర్గాలు తెలిపాయి.

తగ్గించిన సుంకాల వల్ల ఎగుమతులు పెరగాలని ఆయన అన్నారు. ఇతర రాష్ట్రాల్లో కాశ్మీరీలను లక్ష్యంగా చేసుకోవడంపై మాట్లాడుతూ, విద్యార్థులు, వ్యాపారులపై వేధింపులను ఆపాలని, ఇతర ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన తన సహచరులను, కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కోరినట్లు ఆయన చెప్పారు. కాశ్మీరీ వ్యాపారులను వేధించి, దాడి చేసిన వారిపై ఉత్తరాఖండ్ వేగంగా చర్య తీసుకొని, అరెస్టు చేయడాన్ని తాను అభినందిస్తున్నానని ఆయన అన్నారు. అయితే, నేషనల్ కాన్ఫరెన్స్ మిత్రపక్షమైన కాంగ్రెస్ పాలించే హిమాచల్ ప్రదేశ్‌లో ఇలాంటి సంఘటనలు కొనసాగుతున్నాయని ఆయన అన్నారు. మన ప్రజలను లక్ష్యంగా చేసుకోవడం నాకు షాక్ ఇచ్చింది. కాశ్మీరీలను ఇలా వేధించడం ఆపాలని నేను హిమాచల్‌ను అభ్యర్థిస్తున్నాను అని ఆయన అన్నారు.

# భారత్-యుఎస్ మధ్య వాణిజ్య ఒప్పందం- ఒడుదుడుకులు




**న్యూఢిల్లీ :** భారత్, అమెరికాలు చారిత్రిక వాణిజ్య బిల్లును ఖరారు చేయడంతో ఏడాదిగా సాగుతున్న సుంకాల వివాదానికి తెరపడింది. భారతీయ ఎగుమతులపై వేసిన రెసిప్రోకల్ టారిఫ్ ను 18శాతానికి తగ్గిస్తున్నట్టు ప్రకటించి, భారతీయ ఎగుమతిదారులకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తక్షణ ఊరటను కలిగించారు. సోమవారం నాడు ట్రంప్‌కు, ప్రధాని నరేంద్ర మోడీ ఫోన్‌లో మాట్లాడిన తర్వాత ఈ వార్త వెలువడింది. నెలల తరబడి చర్చలకే పరిమితమైన ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలలో ప్రధానమైన మార్పుకు దారి తీసింది. ఇరు దేశాలకూ చెందిన ఇరు దేశాల రాయబారుల మధ్య నెలలు తరబడి జరిగిన తీవ్ర సంప్రదింపుల అనంతరం ఈ ఒప్పందం ఖరారైంది. గత ఏడాది మొదట్లో సానుకూలమైన అప్రమత్తతతో ప్రారంభమైన ఈ చర్చలు, నిలకడైన దౌత్యపరమైన కృషిగా పరిణామం చెంది, అంతిమంగా ఫిబ్రవరి 2026లో ఖరారయ్యాయి.

వాణిజ్య ఒప్పందానికి దారితీసిన కీలక ఘటనల కాలక్రమం ఏప్రిల్ 2025 – అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ భారత్‌లో పర్యటించినప్పుడు, ఇరుపక్షాలు విధివిధానాలను ఖరారు చేశాయి; జూలై 9వ తేదీలోగా ఒప్పందం కుదిరే అవకాశం ఉందని భారత్ సంకేతాలు ఇచ్చింది. మే 2025– వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్, ప్రధాన సంధానకర్త రాజేష్ అగర్వాల్ వాషింగ్టన్‌ను సందర్శించారు (మే 17–20); చర్చలు పురోగమించాయి, ఇరుపక్షాలు ఒక ఒప్పందానికి దగ్గరవుతున్నాయి.

జూన్ 2025 – జూన్ 3వ తేదీన అమెరికా వాణిజ్య మంత్రి లట్నిక్ ఒప్పందం ఖరారు కావచ్చంటూ పేర్కొన్నారు; దానిని భారీ వాణిజ్య ఒప్పందంగా ట్రంప్ అభివర్ణించారు. వ్యవసాయ దిగుమతి సుంకాల విషయంపై చర్చలు ప్రతిస్తంభించాయి. వాషింగ్టన్‌కు రావలసిందిగా ట్రంప్ ఆహ్వానాన్ని ప్రధాని తిరస్కరించారు. జులై 2025 – భారత ప్రతినిధి బృందం ఎటువంటి పురోగతినీ సాధించకుండా తిరిగి వచ్చింది. జాతి ప్రయోజనాలకే అత్యంత ప్రాధాన్యత ఉంటుందని జులై 4న గోయల్ నొక్కి చెప్పారు. జులై మధ్య కాలంలో ఈ ప్రతిష్టంభనను తొలగించేందుకు ఐదవ విడత చర్చలు జరిగాయి. భారతీయ సరుకులపై 25శాతం సుంకాన్ని ట్రంప్ తిరిగి విధిస్తూ, రష్యా చమురును కొనుగోలు చేయడాన్ని కొనసాగిస్తే జరిమానాలు విధిస్తామంటూ హెచ్చరించారు.

ఆగస్టు 2025 – భారతీయ ఎగుమతులపై సుంకాలను 50 శాతానికి అమెరికా పెంచింది. ఇది ఏ వాణిజ్య భాగస్వామిపైనైనా విధించగలిగే అత్యధిక సుంకం. చర్చలు కొనసాగుతున్నప్పటికీ, రష్యన్ చమురును దిగుమతి చేసుకుంటున్న బ్రిక్స్ దేశాలకు కూడా బెదిరింపులు విస్తరించాయి. ఆగస్టు 2025– ఆరవ విడత ద్వైపాక్షిక వాణిజ్య చర్చల కోసం అసిస్టెంట్ ట్రేడ్ రిప్రజెంటేటివ్ బ్రెండన్ లించ్ నేతృత్వంలో అమెరికా ప్రతినిధి బృందం ఆగస్టు 25–29 వరకు న్యూఢిల్లీకి రావలసి ఉంది. అయితే, ఈ పర్యటన రద్దు కావడమే కాక, కొత్త తేదీలను ఇంకా నిర్ణయించలేదంటూ వారి అధికారి వెల్లడించారు. సెప్టెంబర్ 2025– వాణిజ్య ఆటంకాలను పరిష్కరించడంపై ట్రంప్ ఆశావాదాన్ని వ్యక్తం చేస్తూ మోడీతో మాట్లాడాలని యోచిస్తున్నట్టు తెలిపారు. అమెరికా–భారత్‌లు "సన్నిహిత స్నేహితులు, సహజ భాగస్వాములు" అని ప్రధానమంత్రి మోడీ అభివర్ణిస్తూ కొనసాగుతున్న చర్చలను పట్టి చూపారు. అక్టోబర్ 2025 – రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడాన్ని భారత్ నిలిపివేస్తుందని మోడీ తనకు హామీ ఇచ్చినట్టు ట్రంప్ పేర్కొనగా, జాతి ప్రయోజనాలను పట్టి చూపుతూ, భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఈ వాదనను తిరస్కరించింది. నవంబర్ 2025 – పరిమిత పరిణామాలు; ఎటువంటి ఖచ్చితమైన ఫలితాలు లేకుండా చర్చలు కొనసాగాయి

డిసెంబర్ 2025– ఢిల్లీలో చర్చలు జరుగుతున్న సమయంలో, ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపై ట్రంప్‌తో "ఆత్మీయమైన, ఆసక్తికరమైన" సంభాషణ జరిగిందని ప్రధాని మోడీ ధృవీకరించారు. జనవరి 2026 – ఇరు దేశాలూ చర్చలు చురుకుగా నిర్వహిస్తూ, ఒప్పందం దిశగా కదులుతున్నామని యుఎస్ రాయబారి సెర్గియో గోర్ పేర్కొన్నారు. ఫిబ్రవరి 2026 – వాణిజ్య ఒప్పందాన్ని ప్రకటించిన ట్రంప్, భారతీయ దిగుమతులపై సుంకాలను 50 నుంచి 18 శాతానికి తక్షణమే తగ్గిస్తున్నట్టు ప్రకటించారు. ఇది భారత ఎగుమతిదారులకు తక్షణ ఊరటను అందిస్తోంది. ట్రంప్ సామాజిక మాధ్యమమైన ట్రూత్ సోషల్ లో చేసిన పోస్ట్‌కు స్పందిస్తూ, మేడ్ ఇన్ ఇండియా ఉత్పత్తులపై ఇప్పుడు సుంకం 18 శాతానికి తగ్గుతుందని తెలిసి తాను చాలా సంతోషించానని ప్రధాని మోదీ అన్నారు.

# ఎస్ఎఫ్‌డీఆర్ పరీక్ష విజయవంతం

## డీఆర్‌డీవో మరో ఘనత..



**ఒడిశా :** దేశ క్షిపణి వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా భారత్ మరో ముందడుగు వేసింది. గగనతలం నుంచి గగనతలంలోకి ప్రయోగించే దీర్ఘశ్రేణి క్షిపణుల అభివృద్ధికి కీలకమైన 'సాలిడ్ ఫ్యూయల్ డక్టెడ్ రామ్‌జెట్' సాంకేతికతను డీఆర్‌డీవో విజయవంతంగా పరీక్షించింది. ఒడిశా తీరంలోని చాందీపూర్ ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్‌లో ఈ ప్రయోగాన్ని నిర్వహించింది. పరీక్షల్లో భాగంగా నాజిల్ లెస్ బూస్టర్, సాలిడ్ ఫ్యూయల్ డక్టెడ్ రామ్‌జెట్ మోటార్, ఫ్యూయల్ ఫ్లో కంట్రోలర్ వంటి అన్ని వ్యవస్థలూ ఆశించిన రీతిలో అత్యుత్తమ పనితీరును కనబరిచాయి. ఐటీఆర్ ఏర్పాటు చేసిన వివిధ ట్రాకింగ్ పరికరాల ద్వారా సేకరించిన డేటా ఆధారంగా ఈ పరీక్ష విజయవంతమైనట్లు శాస్త్రవేత్తలు ధ్రువీకరించారు. 'ఎస్ఎఫ్‌డీఆర్' ప్రొపల్షన్ వ్యవస్థ పరీక్ష విజయవంతంతో శత్రు దేశాల లక్ష్యాలను అత్యంత దూరం నుంచే అడ్డుకోగల క్షిపణుల తయారీ దిశగా భారత్ ముందడుగు వేసినట్లయ్యింది. ఈ ప్రయోగాన్ని డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ లాబొరేటరీ, హై ఎనర్జీ మెటీరియల్స్ రీసెర్చ్ లాబొరేటరీ, రీసెర్చ్ సెంటర్ ఇమారత్, ఐటీఆర్ శాస్త్రవేత్తలు పర్యవేక్షించారు.

# అప్పుడు సీజ్‌ఫైర్.. ఇప్పుడు ట్రేడ్ డీల్

## ట్రంప్ ప్రకటనపై కాంగ్రెస్ పోస్టు



**న్యూఢిల్లీ :** భారత్‌తో ట్రేడ్ డీల్‌ను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడంపై కాంగ్రెస్ స్పందించింది. ఈ ఒప్పందాన్ని అగ్రరాజ్యం ప్రకటించడాన్ని తప్పుపట్టింది. అలాగే ట్రంప్ పోస్టులో ప్రస్తావించిన అంశాలపై ఆందోళన వ్యక్తంచేసింది. గతేడాది ఆపరేషన్ సిందూర్ వేళ.. భారత్–పాక్ మధ్య కాల్పుల విరమణ గురించి ఆయనే ప్రకటించడాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆరోపణలు చేసింది.

''గతేడాది సీజ్‌ఫైర్‌ను ట్రంపే ప్రకటించారు.. ఇప్పుడు ట్రేడ్ డీల్ గురించి ఆయనే చెప్పారు. దీని వెనక ఆంతర్యం ఏంటి..? మోదీ కోరిక మేరకే ఈ డీల్ కుదిరిందన్నారు. ట్రంప్‌నకు మోదీ లొంగిపోయారా? ఆ దేశంపై విధిస్తున్న సుంకాలను జీరోకు తీసుకొచ్చారు. దీనివల్ల అగ్రరాజ్య ఉత్పత్తులకు దేశ మార్కెట్‌లో పూర్తి స్వేచ్ఛ కల్పించినట్టే అవుతుంది. ఇలా చేయడం వల్ల మన వ్యాపారులకు తీవ్ర నష్టం కలుగుతుంది'' అని కాంగ్రెస్ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ డీల్ రైతులను, వ్యాపారులను, పరిశ్రమలను ఏ విధంగా ప్రభావితం చేస్తుందో వివరించాలని డిమాండ్ చేసింది. రష్యా చమురుకు బదులుగా అమెరికా, వెనెజువెలా చమురు కొనుగోలు చేయడంపై మోదీ మౌనం వహిస్తున్నారని, దీనిపై సమగ్ర వివరాలు వెల్లడించాలని పోస్టులో పేర్కొంది. గతేడాది పహల్గాం ఉగ్రదాడికి ఆపరేషన్ సిందూర్‌తో భారత్ గట్టి బదులిచ్చిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో భారత్–పాక్ మధ్య ఘర్షణలు జరిగాయి. మన సైన్యం ధాటికి విలవిల్లాడిన పాక్.. మనతో కాల్పుల విరమణకు అంగీకరించింది. ఇది తనవల్లే కుదిరిందని ట్రంప్ పలుమార్లు ప్రకటించుకున్నారు. అయితే దానిని భారత ప్రభుత్వం మాత్రం అంగీకరించలేదు.

## సముద్రంలో బాలుడి సాహసం..
# గంటలపాటు ఈది.. కుటుంబాన్ని కాపాడి!



**పెర్త్:** సముద్రంలో కొట్టుకుపోయిన తన తల్లి, తోబుట్టువులను కాపాడుకునేందుకు ఓ బాలుడు పెద్ద సాహసం చేశాడు. అల్లకల్లోలంగా మారిన సముద్రంలో దాదాపు 4 గంటల పాటు భీకర అలలకు ఎదురీది ఎట్టకేలకు తీరానికి చేరుకుని సమాచారం అందించాడు. అప్పటికే చీకటి పడటంతో హెలికాప్టర్ సాయంతో రంగంలోకి దిగిన అధికారులు.. తల్లి, మరో ఇద్దరు పిల్లలను సురక్షితంగా కాపాడారు. ఆస్ట్రేలియాలో ఈ ఘటన వెలుగు చూసింది. పెర్త్‌కు చెందిన జోవాన్ అపెల్బీ అనే మహిళ తన ముగ్గురు పిల్లలతో కలిసి చిన్న పడవలు (కయాక్), పెడల్ బోర్డ్‌ల సాయంతో సముద్రంలో విహారానికి వెళ్లారు. అంతలోనే వాతావరణం మారిపోవడంతో.. వారు క్రమక్రమంగా తీరానికి దూరంగా కొట్టుకుపోయారు. ఈ క్రమంలోనే.. తల్లి సూచనతో పెద్ద కుమారుడు ఆస్టిన్ (13) సాహసోపేత నిర్ణయం తీసుకున్నాడు. సాయాన్ని అర్థించేందుకు తొలుత కయాక్‌పై తీరం వైపు బయల్దేరాడు. కానీ, అందులోకి నీరు చేరడంతో మధ్యలోనే వదిలేశాడు. అనంతరం లైఫ్‌జాకెట్‌నూ వదిలేసి.. తీరం వైపు ఈత కొట్టడం ప్రారంభించాడు. ఉద్ధృత అలల నడుమ దాదాపు 4 కిలోమీటర్ల మేర ఈది తీరానికి చేరుకున్నాడు.

బాలుడు ఇచ్చిన సమాచారం ఆధారంగా అధికారులు హెలికాప్టర్ సాయంతో గాలింపు చేపట్టి.. తల్లి, ఇద్దరు పిల్లలను గుర్తించారు. ఆ సమయానికి వారు తీరానికి 14 కిలోమీటర్ల దూరంలో పెడల్ బోర్డులను పట్టుకుని వేలాడుతూ కనిపించారని చెప్పారు. బాలుడి ధైర్య సాహసాలను ప్రశంసించారు. నలుగురికి వైద్య పరీక్షలు నిర్వహించామని, ఎవరికీ ఆసుపత్రిలో చేరాల్సిన అవసరం రాలేదన్నారు. ఆ సమయంలో ముగ్గురు పిల్లలను వదిలేసి తాను వెళ్లలేని పరిస్థితి ఉందని, ఆస్టిన్‌ను పంపడం తన జీవితంలో తీసుకున్న అత్యంత కష్టమైన నిర్ణయమని తల్లి జోవాన్ తెలిపారు. సముద్రంలో కొట్టుకుపోయిన మొదట్లో ధైర్యంగానే ఉన్నామని, కానీ.. చీకటి పడేకొద్దీ అలలు ఉద్ధృతంగా మారాయని, చలికి వణికిపోయామని చెప్పారు.



# ఇసిపై అభిశంసన తీర్మానం పెట్టే యోచనలో తృణమూల్

**న్యూఢిల్లీ :** త్వరలోనే అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న పశ్చిమ బెంగాల్‌లో ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై తీవ్ర వివాదం నెలకొన్న నేపథ్యంలో, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌పై అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టే అవకాశాన్ని చర్చించడానికి తృణమూల్ కాంగ్రెస్ ఇతర పార్టీలతో మాట్లాడనుందని పార్టీ వర్గాలు మంగళవారం వెల్లడించాయి. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి, ఎన్నికల సంఘంలోని ముగ్గురు ఉన్నతాధికారులకు మధ్య ఢిల్లీ లోని ఎన్నికల సంఘం కార్యాలయంలో వాగ్వాదం జరిగిన ఒక రోజు తర్వాత ఈ ప్రకటన వెలువడింది. ఈ పరిణామాన్నిధృవీకరిస్తూ, ఓటర్ల జాబితా ప్రక్షాళన ప్రక్రియను జ్ఞానేష్ కుమార్ నిర్వహించిన తీరు తప్పు అని తృణమూల్ ఎంపీ కళ్యాణ్ బెనర్జీ విలేకరులతో మాట్లాడుతూ అన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ ఎస్ఐఆర్ నిర్వహిస్తున్న విధానం తప్పు, ఇది దేశంలోని ప్రతి పౌరుడి ఓటు హక్కులను ప్రభావితం చేస్తుంది కాబట్టి మేము ఆయనను అభిశంసించే విషయాన్ని పరిశీలిస్తున్నామని తృణమూల్ ఎంపీ ఢిల్లీలో తెలిపారు.

# మణిపుర్ నూతన సీఎంగా యుమ్నం ఖేమ్‌చంద్ సింగ్..!

## బీజేపీ శాసనసభాపక్ష నేతగా ఎన్నిక



**ఇంఫాల్ :** మణిపుర్‌లో రాష్ట్రపతి పాలనకు ఏడాది పూర్తికానున్న నేపథ్యంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. కొత్త సీఎంగా భాజపా నేత యుమ్నం ఖేమ్‌చంద్ సింగ్ ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు సమాచారం. మంగళవారం ఆయన బీజేపీ శాసనసభాపక్ష నేతగా ఎన్నికయ్యారు. అలాగే, మహిళా నేత నెమ్చా కిప్‌జెన్ ఉప ముఖ్యమంత్రి అయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం. మణిపుర్ ప్రస్తుత శాసనసభ పదవీకాలం 2027 వరకు ఉంది. 2023 మే నుంచి జాతుల మధ్య ఘర్షణలతో మణిపుర్ అట్టుడికింది. 250 మందికిపైగా మృతి చెందగా.. వేలాదిమంది నిరాశ్రయులయ్యారు. ఈ క్రమంలోనే గతేడాది ఫిబ్రవరిలో సీఎం బీరెన్ సింగ్ రాజీనామా చేయడంతో అక్కడ రాష్ట్రపతి పాలన విధించిన విషయం తెలిసిందే. బీరెన్‌సింగ్ రాజీనామాతో ఏడాది కాలంగా సీఎం పోస్టు ఖాళీగా ఉండటంతో... తాజా పరిణామాల నేపథ్యంలో కొత్త సీఎంగా ఖేమ్‌చంద్ బాధ్యతలు చేపట్టనున్నట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి.

మణిపుర్ అసెంబ్లీలో మొత్తం 60 స్థానాలు ఉన్నాయి. ప్రస్తుతం 37 మంది భాజపా ఎమ్మెల్యేలు ఉన్నారు. నేషనల్ పీపుల్స్ పార్టీ నుంచి ఆరుగురు, కాంగ్రెస్, నాగా పీపుల్స్ ఫ్రంట్‌ల నుంచి ఐదుగురు చొప్పున, కుకీ పీపుల్స్ అలయన్స్ నుంచి ఇద్దరు, జేడీయూ నుంచి ఒకరు, ముగ్గురు స్వతంత్రులు ఎమ్మెల్యేలుగా ఉన్నారు. ఒక స్థానం ఖాళీగా ఉంది.

# అజిత్ పవార్ అంత్యక్రియల్లో చేతివాటం.. ఏడుగురి అరెస్ట్



**ముంబై:** విమాన ప్రమాదంలో కన్నుమూసిన మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ అంత్యక్రియలు గురువారం బారామతిలోని విద్యా ప్రతిష్ఠాన్ మైదానంలో జరిగిన విషయం తెలిసిందే. అయితే ఇదే అదునుగా పలువురి నగలను, నగదును కొందరు దొంగలు కాజేశారు. వీరిని పోలీసులు మంగళవారం అరెస్టుచేశారు. అజిత్ పవార్ అంత్యక్రియలకు భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. ఆయన అంతిమ సంస్కారాలు ముగిసిన అనంతరం దాదాపు 15మంది వ్యక్తులు తమ బంగారు గొలుసులు చోరీకి గురైనట్లు గుర్తించారు. వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వాటి విలువ సుమారు రూ.30లక్షలు ఉంటుందని అంచనా వేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా మంగళవారం ఏడుగురు అనుమానితులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

## విమర్శలు ఎదురైనా..
# మా సహనమే గెలిపించింది

ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ :** అమెరికాతో భారత్ కుదుర్చుకున్న చారిత్రక వాణిజ్య ఒప్పందంపై ఎన్డీఏ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. భారత్‌పై అమెరికా విధించిన సుంకాలపై ఎన్ని విమర్శలు వచ్చినా.. సహనంతో ఉన్నానని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆ సహనమే ఇప్పుడు దేశానికి మంచి ఫలితాలను తీసుకువచ్చిందన్నారు. అగ్రరాజ్యంతో చేసుకుంటున్న ఈ ఒప్పందం అనుకూలమైన ఆర్థిక వాతావరణాన్ని సృష్టించిందని వెల్లడించారు. వాణిజ్య చర్చలపై ప్రభుత్వ స్థిరమైన వైఖరికి ఇది నిదర్శనమన్నారు. ప్రపంచ దేశాల మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతల వల్ల ఎన్నో దేశాలు వాణిజ్యపరంగా సమస్యలు ఎదుర్కొంటున్నప్పటికీ.. భారత్ మాత్రం ప్రయోజనం పొందుతోందన్నారు.

దేశంలో పారిశ్రామిక వృద్ధిని బలోపేతం చేయడానికి తమ ప్రభుత్వం నిరంతరం చర్యలు తీసుకుంటోందని మోదీ పేర్కొన్నారు. కొంతకాలంగా అమెరికాతో జరుగుతున్న వాణిజ్య చర్చల్లో అనేక సమస్యలు, ఇబ్బందులు ఎదుర్కొన్నామన్నారు. అయినప్పటికీ తమ ప్రభుత్వం వెనకడుగు వేయలేదన్నారు. గత దశాబ్దకాలంలో దేశంలో చాలా మార్పులు వచ్చాయని, పలు సంస్కరణలు మంచి ఫలితాలను ఇచ్చాయని తెలిపారు. వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆర్థికవ్యవస్థల్లో భారత్ ఒకటిగా నిలిచిందని.. ప్రపంచ వేదికలపై మన ప్రాబల్యం పెరిగిందని వెల్లడించారు. మరికొన్నేళ్లలో ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా భారత్ తప్పకుండా నిలుస్తుందని ధీమా వ్యక్తంచేశారు.



# అలాగైతే దేశం నుంచి వెళ్లిపోండి..

## వాట్సప్ మాతృ సంస్థ మెటాపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం



**న్యూఢిల్లీ :** ప్రైవసీ పాలసీ విషయంలో వాట్సప్ మాతృ సంస్థ మెటాపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. 'మీరు మా దేశ గోప్యతతో ఆడుకోలేరు. మా డేటాలోని ఒక్క అంకెను పంచుకోవడానికి మేం అనుమతించం. ఒకవేళ దేశ చట్టాలను పాటించకపోతే దేశాన్ని వీడి వెళ్లొచ్చు'అని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ హెచ్చరించారు. 2021లో వాట్సప్‌లో గోప్యతా విధానానికి సంబంధించిన పిటిషన్‌పై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది.

### వాణిజ్య ప్రయోజనాల కోసమే..

తమ వాణిజ్య ప్రయోజనాల కోసమే వాట్సప్ వినియోగదారుల డేటాను మెటాతో పంచుకుంటోందని ప్రభుత్వం తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. ఇది దోపిడీ కిందకే వస్తుందని పేర్కొన్నారు. దీంతో సీజేఐ జస్టిస్ స్పందిస్తూ మెటాను హెచ్చరించారు.

కొన్నిసార్లు మెటా విధానాలను అర్థం చేసుకోవడానికి తాము ఇబ్బందిపడతామని తెలిపారు. ఒకసారి తనకు ఓ డాక్టర్ వాట్సప్‌లో మందుల ప్రిస్క్రిప్షన్ పంపితే దానికి సంబంధించిన ప్రకటనలు ఫోన్‌లో కనిపించాయని పేర్కొన్నారు. దేశంలోని లక్షలాదిమంది పేద, చదువు రాని ప్రజలు ఈ విధానాలను ఎలా అర్థం చేసుకుంటారని సీజేఐ ప్రశ్నించారు.

### ప్రైవసీ పాలసీ ఏమిటి..?

2021 జనవరిలో వాట్సప్ కొత్త ప్రైవసీ పాలసీని తీసుకువచ్చింది. దీన్ని ప్రకారం యూజర్లు వాట్సప్ బిజినెస్ అకౌంట్లతో జరిపే సంభాషణకు సంబంధించిన సమాచారం ఫేస్‌బుక్‌తో పంచుకొనేందుకు అనుమతి లభిస్తుంది. కొత్త పాలసీకి అంగీకరించని వారి ఖాతాలను రద్దు చేస్తామని మొదట హెచ్చరించింది. దీనిపై తీవ్రస్థాయిలో ఆందోళన వ్యక్తమైంది.

ఇది వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించడమేనని చాలా అభ్యంతరాలు వచ్చాయి. దీనిపై జోక్యం చేసుకొన్న కేంద్రం.. తక్షణమే పాలసీ అమలును నిలిపివేయాలని ఆదేశించింది. ఐటీ చట్టంలోని నిబంధనలకు కొత్త పాలసీ పూర్తి విరుద్ధంగా ఉందని చెప్పింది. పాలసీపై దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం పైవ్యాఖ్యలు చేసింది.

యాదాద్రి భువనగిరి వార్త వేదిక సూర్య || హైదరాబాద్ బుధవారం, ఫిబ్రవరి 04, 2026 ||

పారిశుద్ధ్య కార్మికురాలి నిజాయతీకి

# సూపర్ స్టార్ కానుక



**చెన్నై:** తనకు దొరికిన బంగారాన్ని పోలీసులకు అప్పగించిన పారిశుద్ధ్య కార్మికురాలి నిజాయతీని సూపర్ స్టార్ రజనీకాంత్ మెచ్చుకోవడంతో పాటు బంగారు గొలుసును కానుకగా అందించారు. చెన్నై మహానగర పాలకసంస్థలో కార్మికురాలిగా పని చేస్తున్న పద్మ (50) ఇటీవల తనకు రోడ్డుపై దొరికిన 45 తులాల బంగారాన్ని పోలీసులకు అప్పగించి పలువురు మన్ననలు అందుకున్నారు. తాజాగా ఆమెను అగ్ర కథానాయకుడు రజనీకాంత్ సన్మానించారు. తన ఇంటికి పిలిచి ఆమెతో ఆప్యాయంగా మాట్లాడిన రజనీకాంత్ ఆమెకు ఒక బంగారపు గొలుసును కానుకగా ఇచ్చారు. ఇక పద్మకు భారత తపాలా శాఖ ఇటీవల అరుదైన గౌరవాన్ని అందించింది. ఆమె ఫొటోతో కూడిన ప్రత్యేక పోస్టల్ స్టాంపును విడుదల చేసింది. ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ ద్వారా ఆమెకు రూ.15 లక్షల ప్రమాద బీమా పాలసీని కూడా అందించారు. ఆమెను అభినందిస్తూ ప్రభుత్వం తరపున రూ.లక్ష నగదు బహుమతిని చెక్కు రూపంలో అందించించిన సంగతి తెలిసిందే.

ఆదిత్య ధర్ దర్శకత్వంలో రణ్‌వీర్ సింగ్ హీరోగా వచ్చిన చిత్రం 'ధురంధర్'. గతేడాది చివర్లో విడుదలై సూపర్ హిట్‌ను సొంతం చేసుకుంది. బాక్సాఫీస్ వద్ద కొత్త రికార్డులు సృష్టించిన ఈ సినిమాకు సీక్వెల్ ఉన్నట్లు గతంలోనే ప్రకటించిన విషయం తెలిసిందే. 'ధురంధర్:ది రివెంజ్' పేరుతో మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. మొదటి భాగం హిందీలో మాత్రమే విడుదల కాగా.. రెండో పార్ట్ హిందీతో పాటు తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో రిలీజ్ అవుతుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని టీజర్‌ను విడుదల చేశారు. 'ఇది కొత్త భారతదేశం.. సరిహద్దులు దాటి చొచ్చుకువచ్చి దెబ్బకొట్టి తీరుతుంది' అని రణ్‌వీర్ సింగ్ రివెంజ్ డైలాగుతో అదరగొట్టారు.

## ధురంధర్ 2 ది రివెంజ్ టీజర్ విడుదల




## నాలుగేళ్లు విరామం తీసుకున్నా

– మాధవన్



విశ్రాంతి అవసరం అనిపించి నాలుగేళ్లు విరామం తీసుకున్నట్లు నటుడు మాధవన్ చెప్పారు. 2011 నుంచి 2015 వరకూ విరామం తీసుకున్న ఆయన 2016లో 'సాలా ఖదూస్'తో తిరిగి అలరించడం ప్రారంభించారు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో తన కెరీర్ గురించి పంచుకున్నారు.

''నేను చేస్తున్న పనిపై నిరాశ కలిగింది. అందుకే కొన్ని రోజులు విరామం తీసుకోవాలని భావించా. నాలుగేళ్లు చిత్ర పరిశ్రమకు దూరంగా ఉన్నాను. కనీసం ప్రకటనల్లో కూడా నటించలేదు. దేశంలో పర్యటించాను. గడ్డం పెంచుకొని చెన్నై చుట్టుపక్కల ప్రాంతాలతో పాటు భారత్‌లోని ఎన్నో అందమైన ప్రదేశాలకు వెళ్లాను. అక్కడ రిక్షా వాళ్ల దగ్గరనుంచి ప్రతిఒక్కరితో మాట్లాడాను. వాళ్ల జీవనశైలి, వారిని ఇబ్బందిపెట్టే విషయాల గురించి తెలుసుకున్నా. ఆ నాలుగేళ్ల పర్యటన నాకు జీవితంలో ఎన్నో పాఠాలు నేర్పింది'' అని మాధవన్ అన్నారు. విరామం తర్వాత చేయాలనుకున్న పాత్రలపై మరింత స్పష్టత వచ్చిందని మాధవన్ అన్నారు. తాను తిరిగి వచ్చిన తర్వాత ఇండస్ట్రీలో కొందరు దర్శక నిర్మాతలకు ముందుచూపు లేదని తెలుసుకున్నట్లు చెప్పారు. అప్పటి నుంచి కొత్త దర్శకులను వెతుకున్నట్లు వెల్లడించారు.

ఇటీవల 'ధురంధర్'లో కనిపించి ఆకట్టుకున్న మాధవన్.. ఆ సినిమా షూటింగ్‌లో అందరూ తనను 'రెయిన్ మ్యాన్' అని పిలిచేవారని తెలిపారు. తాను ఎప్పుడు సెట్‌కు వెళ్లినా వర్షం పడేదని అందుకే అందరూ తనను అలా పిలిచేవారని చెప్పారు. ఆ సినిమాలో ఎక్కువ సన్నివేశాలు ఎండ లేకుండా తెరకెక్కించినవేనని.. అవే సినిమాకు మరింత అందానిచ్చాయని తెలిపారు.

## అలా మొదలైంది జర్నీ

దుల్కర్, శివకార్తికేయన్




ఎన్ని సినిమాలు చేసినా నటులకు తొలి చిత్రం ఎంతో అపురూపం. ఆ మూవీ విడుదల తేదీ ప్రత్యేకం. అలా మలయాళ హీరో దుల్కర్ సల్మాన్, తమిళ హీరో శివకార్తికేయన్‌కు ఫిబ్రవరి 3 స్పెషల్ కావడం యాదృచ్ఛికం. టాలీవుడ్‌లోనూ వీరికి క్రేజ్ ఉన్న సంగతి తెలిసిందే. మరి, వీళ్లు ఏయే సినిమాలతో ప్రేక్షకులకు పరిచయమయ్యారు?

### తండ్రికి తగ్గ తనయుడు..

అగ్ర నటుడు మమ్ముట్టి వారసుడిగా 'సెకండ్ షో' సినిమాతో ఇండస్ట్రీలోకి వచ్చారు దుల్కర్ సల్మాన్. 2012లో ఇదే రోజున విడుదలైంది. మూవీ కమర్షియల్ హిట్ కావడంతో పాటు దుల్కర్ నటనకూ మంచి పేరొచ్చింది. సినీ నేపథ్యం ఈ హీరో పరిచయానికే పరిమితమైంది. తర్వాత తండ్రి ప్రస్తావన లేకుండా సినిమాలు చేస్తూ.. నటనలో తండ్రికి తగ్గ తనయుడు అనిపించుకున్నారు. 'ఉస్తాద్ హోటల్', 'పట్టమ్ పోలే', 'బెంగళూర్ డేస్', 'ఓ కాదల్ కన్మణి'.. ఇలా మలయాళం, తమిళం చిత్రాల్లో వైవిధ్యం ప్రదర్శించి, 'మహానటి'తో టాలీవుడ్‌కు పరిచయం అయ్యారు. 'సీతారామం', 'లక్కీ భాస్కర్'.. ఇలా తెలుగులో నటించినవన్నీ ఆయనకు విజయాల్ని అందించడం విశేషం. ఎంతోమందికి ఫేవరెట్‌గా మారిన దుల్కర్.. ప్రస్తుతం తెలుగులో 'ఆకాశంలో ఒక తార', రవి నేలకుదిటి దర్శకత్వంలో ఓ సినిమాలో నటిస్తున్నారు. ఇది ఆయనకు 41వ చిత్రం. మలయాళంలో 'ఐయామ్ గేమ్'లో యాక్ట్ చేస్తున్నారు. నిర్మాతగానూ మంచి గుర్తింపు దక్కింది. ఆయన నిర్మించిన 'కొత్తలోక'.. మలయాళ చిత్ర పరిశ్రమలోనే అత్యధిక కలెక్షన్లు (రూ.300+ కోట్లు) రాబట్టిన సినిమాగా రికార్డు సృష్టించింది.

### హోస్ట్ నుంచి హీరోగా..

కాలేజీ రోజుల్లో మిమిక్రీ చేస్తూ.. ఓ స్టాండప్ కామెడీ షో విజేతగా నిలిచి, తర్వాత హోస్ట్‌గా బుల్లితెరపై ప్రేక్షకులను అలరించి, హీరోగా మారి ఎందరికో స్ఫూర్తిగా నిలిచారు శివకార్తికేయన్. 2012 ఫిబ్రవరి 3న విడుదలైన 'మెరీనా'తో తమిళ ఆడియన్స్‌కు కథానాయకుడిగా పరిచయం అయ్యారు. బాక్సాఫీసు వద్ద హిట్ కావడంతోపాటు తమిళనాడు స్టేట్ ఫిల్మ్ అవార్డులూ అందుకుందీ చిత్రం. 'ఖాకీ సత్తె'లాంటి యాక్షన్ సినిమాలు, 'రెమో'లాంటి రొమాంటిక్ కామెడీ చిత్రాలతో కోలీవుడ్‌ను ఆకట్టుకున్నారు. 'రెమో', 'డాక్టర్', 'డాన్' సినిమాలు తెలుగు ఆడియన్స్‌నూ ఆకట్టుకున్నాయి. 'కౌసల్య కృష్ణమూర్తి'తో 2019లో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చారు. తెలుగు దర్శకుడు అనుదీప్ కేవీతో 'ప్రిన్స్' మూవీ చేశారు. ఆయన 25వ సినిమా 'పరాశక్తి' జనవరి 10న తమిళంలోనే విడుదలైంది. అభిరుచి గల ప్రొడ్యూసర్ అనిపించుకున్నారు. ఆయన నిర్మించిన 'కొట్టుకాళి'.. 53వ ట్రాన్సిల్వేనియా అంతర్జాతీయ చిత్రోత్సవాల్లో ప్రదర్శితమై, ప్రత్యేక జ్యూరీ పురస్కారం పొందింది.




## క్లాస్.. ఇప్పుడు మాస్.. ఆనంద్ తక్షకుడు టీజర్

'మిడిల్‌క్లాస్ మెలోడీస్'తో విజయం అందుకుని, హిట్ కాంబోగా నిలిచారు హీరో ఆనంద్ దేవరకొండ – డైరెక్టర్ వినోద్ అనంతోజు. ఇదే కాంబినేషన్‌లో దానికి భిన్నంగా యాక్షన్ థ్రిల్లర్ మూవీ రూపొందుతోంది. నేరుగా ఓటీటీ 'నెట్‌ఫ్లిక్స్'లో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో టీజర్ ను తాజాగా రిలీజ్ చేశారు. 'లాపతా లేడీస్' ఫేమ్ నీతాన్షీ గోయెల్ ఈ సినిమాలో హీరోయిన్.

## సినిమానా.. బూతు పురాణమా?

హీరోపై నెటిజన్స్ ఫైర్

ఈ రోజుల్లో సినిమాకు ప్రమోషన్స్ చేయడం చాలా ముఖ్యం. కథపై దర్శకుడికి నమ్మకమున్నా సరే మూవీ ప్రమోషన్స్ చేస్తే జనాల్లోకి వెళ్తుంది. అందుకే ట్రైలర్ లాంచ్ ఈవెంట్స్‌తో పాటు ప్రీ రిలీజ్, సాంగ్ రిలీజ్‌ల పేరుతో ప్రమోషన్స్ నిర్వహిస్తుంటారు. ఈ సినిమా ప్రచారంలో భాగంగా మూవీకి సంబంధించి ఆసక్తికర విషయాలను ఆడియన్స్‌తో పంచుకుంటారు. దీనివల్ల సినిమాపై అభిమానుల్లో ఓ రకమైన క్యూరియాసిటీ పెరుగుతుంది. అలా సినిమాలకు ప్రేక్షకులను తీసుకొచ్చేందుకు ప్రమోషన్స్ అనేది సినీ ఇండస్ట్రీలో తప్పనిసరి.

అయితే ప్రమోషన్స్ పేరిట ఆడియన్స్‌ను తమవైపు తిప్పుకునేందుకు చాలా ప్రయత్నాలు చేస్తుంటారు. అంతేకాకుండా అప్పుడప్పుడు కాంట్రవర్సీలు కూడా జరుగుతుంటాయి. తాజాగా టాలీవుడ్ ఇండస్ట్రీలో మరోసారి అలాంటిదే జరిగింది. బరాబర్ ప్రేమిస్తా అనే మూవీ ఈనెల 6వ థియేటర్లలో రిలీజ్ కానుంది. ఈ సినిమాలో టాలీవుడ్ యంగ్ యాక్టర్ చంద్రహాస్ నటించారు. రిలీజ్‌కు దగ్గరవుతున్న వేళ సోమవారం ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు మేకర్స్.

అంతా బాగానే ఉన్నా.. ఈవెంట్‌లో పాడిన ఓ సాంగ్ తీవ్ర వివాదానికి దారితీసింది. హీరో చంద్రహాస్ ఒక వివాదాస్పదమైన బూతు పాట పాడటం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. దీంతో సినీ ప్రియులే కాదు.. నెటిజన్స్ సైతం తీవ్రస్థాయిలో అతనిపై మండిపడుతున్నారు. సినిమా ప్రమోషన్స్ కోసం ఇంత బరితెగించాలా అంటూ గడ్డిపెడుతున్నారు. అసలు ఆ బూతు పాటలేంటని మండిపడుతున్నారు. కేవలం నెగెటివ్ పబ్లిసిటీ కోసమే ఇంతలా అసభ్యకర భాషను వాడతారా అని నెటిజన్స్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సినిమా పబ్లిసిటీ కోసం ఇంత దిగజారాలా అంటూ కామెంట్స్ పెడుతున్నారు.




## అలాంటి వారికి నిద్ర ఎలా పడుతుంది

– రకుల్ ప్రీత్ సింగ్

బాలీవుడ్‌లో ఎప్పుడూ ఏదోఒక అంశం వైరల్‌గా మారుతూనే ఉంటుంది. ఒకప్పుడు బంధుప్రీతిపై నటీనటులు వారి అభిప్రాయాలను పంచుకున్నారు. కొన్ని రోజుల క్రితం వర్కింగ్ అవర్స్ చర్చనీయాంశమైంది. ఇప్పుడు పీఆర్ వ్యవస్థపై అందరూ కామెంట్స్ చేస్తున్నారు. హిందీ చిత్ర పరిశ్రమలో పీఆర్ వ్యూహాలు మరో స్థాయికి చేరాయని పేర్కొంటున్నారు. తాజాగా నటి రకుల్ ప్రీత్ సింగ్ ఓ ఇంటర్వ్యూలో పబ్లిసిటీ సంస్కృతిపై స్పందించారు.

''పీఆర్ వ్యవస్థలు ఒక స్థాయి వరకూ మాత్రమే పనిచేయగలవు. మనం కష్టపడి పని చేసినప్పుడే దానికి తగిన ఫలితం వస్తుంది. గతంతో పోలిస్తే హిందీ చిత్ర పరిశ్రమలో పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. డబ్బు చెల్లించి ఇతరులపై బురద చల్లుతున్నారు. ఇంత నెగెటివిటీ సృష్టించే వాళ్లకు నిద్ర ఎలా పడుతుంది. వాళ్లకు మనస్సాక్షి ఉండదా అని ఎప్పుడూ అనుకుంటాను. ఇలాంటివారు ఎప్పటికైనా ఇబ్బందులు ఎదుర్కోక తప్పదు. నేను స్వయంగా ఎదిగి ఈ స్థాయికి వచ్చాను. నాకు పీఆర్ అవసరం లేదు'' అని అన్నారు.

ఇక ఫొటోగ్రాఫర్లపై కూడా రకుల్ అసహనం వ్యక్తంచేశారు. తాను ఒకే జీన్స్‌ను నెలకు ఐదు సార్లు వేసుకుంటానని అన్నారు. ఈ విషయాన్ని కూడా ఫొటోగ్రాఫర్లు పరిశీలిస్తున్నారని, వారికి హద్దు ఉండాలని చెప్పారు. తాను దుస్తులకు అధిక ప్రాధాన్యం ఇవ్వనని తెలిపారు.



## ఆయనపై ఇంకా గౌరవం పెరిగింది

ఎన్టీఆర్‌పై పూజా బేడీ ప్రశంసలు..

టాలీవుడ్ హీరో ఎన్టీఆర్‌పై బాలీవుడ్ నటి పూజా బేడీ ప్రశంసలు కురిపించారు. తామిరువురు కలిసి నటించిన 'శక్తి' మూవీ షూటింగ్‌ను గుర్తుచేసుకుంటూ.. నటుడిని కొనియాడారు. 'బరాబర్ ప్రేమిస్తా' మూవీ ఈవెంట్‌లో.. గతంలో నటించిన తెలుగు సినిమాల ప్రస్తావన రాగా ఎన్టీఆర్ గురించి ప్రత్యేకంగా మాట్లాడారు. ''శక్తి'లో నేను సోనూసూద్‌కు భార్యగా నటించా. అందులో నాది నెగెటివ్ ఛాయలున్న పాత్ర. ఓ సన్నివేశంలో హీరో నాతో ఫైట్ చేయాల్సి వస్తుంది. కానీ, అందుకు ఎన్టీఆర్ నిరాకరించారు. ఎలాంటి పాత్రైనా మహిళలతో ఫైట్ చేయనన్నారు. అదీ ఆయన వ్యక్తిత్వం. అప్పుడు ఆయనపై ఇంకా గౌరవం పెరిగింది'' అని పేర్కొన్నారు. ఫాంటసీ యాక్షన్ మూవీగా రూపొందిన 'శక్తి' 2011 ఏప్రిల్‌లో విడుదలైంది. అంత కన్నా 18 ఏళ్ల ముందే టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చారు పూజాబేడీ. మోహన్‌బాబు హీరోగా తెరకెక్కిన 'చిట్టెమ్మ మొగుడు'లో వైద్యురాలి పాత్ర పోషించారు. 'బరాబర్ ప్రేమిస్తా'తో మరోసారి తెలుగు ప్రేక్షకులను పలకరించనున్నారు. చంద్రహాస్ హీరోగా నటించిన ఈ సినిమా ఫిబ్రవరి 6న విడుదల కానుంది.








## నవ్విస్తోన్న 'సూపర్ సుబ్బు' టీజర్

ఓటీటీ 'నెట్‌ఫ్లిక్స్' ఒరిజినల్ వెబ్‌సిరీస్ 'సూపర్ సుబ్బు'. సందీప్ కిషన్, మిథిలా పాల్కర్, మురళీశర్మ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ సిరీస్ ఇదే ప్లాట్‌ఫామ్‌పై త్వరలో స్ట్రీమింగ్ కానుంది. తాజాగా టీజర్‌ను విడుదల చేశారు. కొడుకు చేసే పనులు నచ్చని తండ్రి, ఉపాధ్యాయుడిగా మురళీశర్మ కనిపించారు. 'వాడికి పెళ్లి చేస్తే అంతా మంచి జరుగుతుందన్నావ్. మన సార్‌ను 60 మంది అమ్మాయిలు రిజెక్ట్ చేశారు' అంటూ నవ్వులు పూయించారు. జాబ్ పర్మినెంట్ కావడం కోసం ఓ గ్రామానికెళ్లిన హీరో.. అక్కడ ఎదురైన సమస్యల నుంచి ఎలా బయటపడ్డాడన్న కథాంశంతో ఈ సిరీస్ రూపొందుతోంది. బ్రహ్మానందం, సంపూర్ణేశ్‌బాబు కీలక కీలక పాత్రలు పోషించారు.

Printed, Published and Owned by POLOJU SRINIVASA CHARY, and Printed at SURYA DIGITAL PRINTERS, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333, Cell:9985389183. EmailId:vaarthavedhikasurya.yadadri@gmail.com